నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం మార్చి 24, 2025


## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రమదానం

**నవతెలంగాణ-నల్లబెల్లి**



మండలంలోని కన్నరావుపేట గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు పల్నాటి మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం శనిగరం గ్రామం నుండి కన్నరావుపేట గ్రామానికి వెళ్లే తార్రోడ్డు అధ్వానంగా మారి నిత్యం ప్రమాదాలు జరుగు తున్నాయని గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సొంత ఖర్చులతో ట్రాక్టర్లతో మొరం తీసుకువచ్చి మూడు కిలోమీటర్ల మేర శ్రమదానం చేసి గుంతలను పూడ్చిన యువకులు. మండలంలో ప్రజా ప్రతినిధుల పాలన ముగిసినప్పటి నుండి గ్రామాలలో అభివృద్ధి పనులు కుంటుపడిపోయాయని, మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు అధ్వానంగా తయారయ్యాయని, నిత్యం ఏదోచోట ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని యూత్ సభ్యులు అన్నారు. గ్రామ అభివద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండా సంపత్, సభ్యులు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, బండారి వర్తన్, పులి అన్వేష్, సనుప బద్రి, తండ రాజు, చర్ల కర్ణాకర్, బండారి మణికుమార్, ఇతర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**



ఇటీవల కురిసిన అకాల వర్షానికి మండలంలోని చింతనెక్కొండలో మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయని దీంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా నలభై నుండి యాభై ఎకరాలలో మొక్కజొన్న పంటలు నెలకొరిగి దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు పంటలను సర్వే చేసి అంచనా ప్రకారం ప్రభుత్వానికి నివేదిక పంపించి నష్టపరిహారం అందించే విధంగా న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## పన్నులు చెల్లించకుంటే ఆస్తులు సీజ్

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే

**నవతెలంగాణ-వరంగల్**

పన్నులు చెల్లించకుంటే ఆస్తులు సీజ్ చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ నగర ప్రజలను కోరారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లా డుతూ 2024-25 ఆర్థిక సంవత్సరపు పన్నులు చెల్లించ డానికి కేవలం 8రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నగరవాసుల సౌకర్యార్థం గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఉన్న 10 ఈ-సేవా కేంద్రాలైన కాజీపేట సర్కిల్ కార్యాలయం, సుబేదారి వాటర్ ట్యాంక్, హన్మకొండ నక్కలగుట్ట వాటర్ ట్యాంక్, హన్మకొండ అశోకా హోటల్ ఎదురుగా గల మీ సేవా కేంద్రం, హన్మకొండ నయీంనగర్, హన్మకొండ బల్దియా ప్రధాన కార్యాలయం, వరంగల్, పోచమ్మమైదాన్ ఈ సేవా, వరంగల్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, వరంగల్ హెడ్ పోస్టాఫీసు, వరంగల్ క రీమాబాద్ ఈ సేవా కేంద్రం,వరంగల్ లతో పాటు మై జీ డబ్ల్యు ఏం సి యాప్ ద్వారా గాని గాని క్యూ అర్ కోడ్ ద్వారా గాని మీ సమీపం లో గల మీ సేవా కేంద్రాల్లో, వార్డ్ ఆఫీసర్లకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. సుదీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసులు అందించి ఆస్తులను జప్తు చేస్తున్నామని, రెసిడెన్షియల్, కమర్షియల్ పన్ను చెల్లింపు దారులు వెంటనే పన్నులు చెల్లించాలని తెలిపారు.



## ఆత్మహత్యలు వద్దు..జీవితం ముద్దు

### వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్

**నవతెలంగాణ-వరంగల్**

జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్‌లో ఆత్మహత్యల నివారణ కమిటీ, సైకాలజిస్టుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలు, బ్రోచర్లను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆత్మ హత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసి క ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగా ధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయట పడతారని తెలిపారు. పదేండ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మంది జీవితాలను కాపాడటం సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్- గోపి, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా శాఖ డిమాండ్

**నవతెలంగాణ-వరంగల్**

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం ఆదివారం వరంగల్‌లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన 80మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ హాజరై మాట్లాడారు.ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫె స్టోలో ప్రకటించిన పెన్షనర్ల సమస్యలను సత్వరమే ప్రకటించాలని, ఆర్థిక పరిస్థితిశ్రీశ్రీ బూచిగా చూపి నిరాకరిస్తే ఉద్యమం ద్వారా సాధించుకోవడానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.మ్యానిఫెస్టోలో ప్రక టించిన డిమాండ్లనేకోరుతున్నామని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ వీరయ్య, యస్ సదానందం, యస్ రవీందర్, జి నరసింహా రాములు, కలవచెర్ల హనుమంత రావు, రవీందర్, మేడిశెట్టి సుధాకర్,కె కుమారస్వామి, భిక్షపతి, జ్యోతి రమణి, వనజ, సుధాకర్, కష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం

## నూతన అధ్యక్షుడిగా ఈవీ శ్రీనివాస్‌రావు

**నవతెలంగాణ-వరంగల్**

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-2030 అయిదేళ్ళ పదవీ కాలానికి గాను సంఘ సభ్యులందరి ఆమోదం హర్ష ధ్వానాల మధ్య నూతన అధ్యక్షుడిగా ఈ.వి. శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్య దర్శిగా మేకల అక్షయ్ కుమార్, కోశాధికారిగా పడిశాల ఆనంద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నిక ప్రక్రియ నిర్వాహ కులు, సంఘ సీనియర్ సలహాదారులు సుధాకర్‌రెడ్డి, టీ ఎస్ స్వామి, ఎం. ప్రకాష్, రామ్ బ్రహ్మం, కొండల్ రావు, రాఘవులు, ఎల్లయ్య, ఉమేందర్, జగన్నాథ్‌రెడ్డి ప్రకటించారు.ఈకార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, రాజ్ కుమార్, భిక్షపతి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఎం. మహేం దర్, ఈ. శ్రీనివాస్ రావు, భిక్షపతి , వసంత్ కుమార్, మధు, అజీజ్, జయశ్రీ, శ్రీవిద్య, గిరివర్మ, దొడ్డిపల్లి కుమార్, శ్రీకాంత్, భూమేష్, విష్ణుష్, రాకేష్, పూర్ణచందర్, రమేష్, ఆరిఫ్ తదితరులు హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఈసీఎస్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు

### - నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ప్రదీప్‌రావు

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

ఎగ్ కార్ట్స్ స్కీమ్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని తన నివాసంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సుమారు 100మంది లబి ్ధదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించడానికి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అన్నమలై కుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు, పౌల్ట్రీ రైతులు రామారావు రాంప్రసాద్, రామ చంద్రరావు, శ్రీనివాసరెడ్డి, విజయ్, కుమార్, రాజీవ్, వినయ్ పాల్గొన్నారు.



# దేవన్నపేట పంప్‌హౌజ్‌లో నేడు ట్రయల్ రన్

**సెబాస్టియన్ నేతృత్వంలో ఏర్పాట్లు..**

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

దేవాదుల ప్రాజెక్టు మూడో దశ మూడో ప్యాకేజీలో భాగంగా దేవన్నపేట పంప్‌హౌజ్‌లో సోమవారం ఒక్క మోటర్‌తో ట్రయల్ రన్ చేయ డానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్ట్రియా దేశానికి చెందిన 'ఆంద్రిట్జ్' కంపెనీకి చెందిన మూడు మోటర్లను దేవన్నపేట పంప్‌హౌజ్‌లో అమర్చి డ్రైరన్ చేసి, ట్రయల్‌రన్ చేయాల్సి వుంది. 'ఆంద్రిట్జ్' కంపెనీకి చెందిన ఇంజనీర్ సెబాస్టియన్ నేతృత్వంలో అలెక్స్, మరో ఇంజనీర్ డ్రైరన్‌ను ఆదివారం పూర్తి చేయనున్నారు. సోమవారం ట్రయల్‌రన్ చేసి సాయంత్రంలోపు గోదావరి జలాలను ధర్మసాగర్ రిజర్వాయర్‌కు తరలించే ఏర్పాట్లు చేయడానికి రంగం సిద్ధమవుతుంది. 'అంద్రిట్జ్' కంపెనీకి చెందిన ఇంజనీర్ అలెక్స్ తదితరులు గత 17వ తేదీ నుండి దేవన్నపేట పంప్‌హౌజ్‌లో పనులు చేస్తున్నారు. ఈ మోటర్లను కమిషన్ చేయాల్సిన సెబాస్టియన్ రావడంలో జాప్యం జరిగింది. ఎట్టకేలకు ఇంజనీర్ సెబాస్టియన్ శనివారం మధ్యాహ్నం దేవన్నపేటకు చేరుకొని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అమర్చిన మోటర్‌ను డ్రై రన్ చేస్తున్నారు. డ్రై రన్ పూర్తయితే సోమవారం ట్రయల్ రన్ పూర్తి చేసి గోదావరి జలాలను ధర్మసాగర్‌కు సాయంత్రం వరకు తరలించడానికి ఆస్ట్రియా ఇంజనీర్ల బృందం తీవ్రంగా శ్రమిస్తుంది. అన్ని సవ్యంగా జరిగితే సోమవారం సాయంత్రానికి దేవాదుల ప్రాజెక్టు మూడో దశలో భాగంగా గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌కు చేరే అవకాశం లేకపోలేదు.



# ఇంటర్ మూల్యాంకనంలో లోపాలుండొద్దు

**ఇంటర్ బోర్డు అధికారి వెంకటేశ్వర్‌రావు**

**నవతెలంగాణ-వరంగల్**

ఇంటర్ మూల్యాంకనంలో ఏవిధమైన లోపాలు ఉండొద్దనిఇంటర్ బోర్డు అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు.వరంగల్ లాల్ బహదూర్ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన మూల్యాంకన కేంద్రాన్ని ఆదివారం ఇంటర్ బోర్డు అధికారి వేంకటేశ్వరర్‌రావు సందర్శించారు.ఈ నెల 10నుండి సంస్కృతం సబ్జెక్టుతో మూల్యాంకనం ప్రారంభమైందని, శనివారం నుండి మ్యాథ్స్, సివిక్స్, తెలుగు సబ్జెక్టుల మూల్యాంకన గదులను, స్ట్రాంగ్ రూం గదులను సందర్శించారని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఈ ఏడాది నుండి నూతనంగా ప్రారంబమైన స్పాట్ వ్యాల్యువేషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మూల్యాంకన కేంద్రంలో స్ట్రాంగ్ రూం గదులు, మూల్యాంకన గదులను సిద్ధం చేసినట్లు వివరించారు. వరంగల్‌తో పాటు మహబూబాబాద్, ములుగు జిల్లాల మూల్యాంకన సిబ్బందికి ఆయా స్పెల్ వారీగా శిక్షణనిచ్చి మూల్యాంకనం ప్రారంభించాలని సూచించారు. మూల్యాంకన కేంద్రాన్ని సందర్శించిన బోర్డు అధికారు ం అన్ని మౌళిక వసతులు ఏర్పాట్లను చూసి ఆనందం వ్యక్తం చేసారు. సకాలంలో స్పాట్ వ్యాల్యుయేషన్ పూర్తి చేయాలని, ఎగ్జామినర్లకు కల్పిస్తున్న వసతులపై సంతోషం వ్యక్తం చేసారు.



# చదువుతోనే బాలికల అభివృద్ధి

**విద్యార్థినులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు పంపిణీ**

**నవతెలంగాణ-నర్సంపేట**

బాలికల అభివృద్ధి చదువుతూనే సాధ్య మవుతుందని రీజినల్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం గురుకుల ఆవరణంలో ప్రిన్సి పాల్ మంగ విద్య ద్వారానే వికాసం, బాలికల అభి వృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. చదువులో చక్కటి ప్రతిభను కాపరుస్తూ వారికి వార్షిక పరీక్షలను అత్యుత్తమ మార్కులను సాధించాలని సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో సామాజిక బాధ్యతను నెరవేర్చాలని సూచించారు. తన పూర్వ విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా భాగస్వామ్యులను చేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ కవి, వక్త కాసుల రవికుమార్ ను అభినందించారు.ఈ సందర్భంగా కాసుల రవికుమార్, జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ విద్య ద్వారానే వికాసం అని, బాలికల అభివృద్ధి చదువుతోనే సాధ్యమవుతుందని, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలేల అడుగు జాడల్లో నడుస్తూ చక్కటి భవిష్యత్తును నిర్మించు కోవాలని వారు కోరారు. చదువుల్లో, ఆటపాటల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ప్రిన్సిపల్ మల్లయ్య, నెక్కొండ గురుకుల ప్రిన్సిపల్ జయశ్రీ, జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్ కుమార్, మనోజ్ కుమార్, అనిల్ సందీప్, నాగరాజు, నర్సంపేట గురుకుల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# యునైటెడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వార్షికోత్సవం

**నవతెలంగాణ కాశిబుగ్గ**

యునైటెడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 40వ వార్షికోత్సవ సమావేశాన్ని ఆదివారం కాశీబుగ్గలోని కెవిఎస్ ఫంక్షన్ హాల్లో సంఘం అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ సమావేశంలో 2024-25కు సంబంధించిన వార్షిక నివేదికను వివరించారు. సంవత్సరకాలంలో సంఘం సాధారణ మరియు ప్రత్యేక రుణాలు రూ.7కోట్లకు పైగా సభ్యులకు అందజేసినట్లు వివరించారు. సంఘం అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సంఘం పారదర్శకంగా నిబద్ధతతో పనిచేస్తూ సభ్యులకు సేవలందిస్తుందన్నారు. సంఘం కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేట్ స్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి నెల 13,15 తేదీలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది సంఘం కార్యకలాపాలకు సంబంధించిన వార్షిక నివేదికను అందిస్తామన్నారు. సంఘంలోని సభ్యులందరూ సకాలంలో తమ బిల్లులను చెల్లించడం వల్లనే సంఘం ఈ స్థాయిలో కొనసాగుతుందన్నారు. సమావేశంలో కోశాధికారి రామ రమేష్ కార్యదర్శి వంగరి ప్రకాష్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గుజ్జాల రామకష్ణ, శ్వేత బాబు, లకుం భాస్కర్ కోశాధికారి రామ రమేష్, చిలువేరు థామస్, అరికల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ 94వ వర్ధంతి



**నవతెలంగాణ-కాశిబుగ్గ**

స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఆదివారం మల్లు స్వరాజ్యం నగర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రామన్నపేట కరీమాబాద్ ఏరియా కార్యదర్శి సింగారపు బాబు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గున్నాల ప్రభాకర్, అప్పాజీ వాణి, మాదాసి దివ్య, ఎండి జుబేదా, ఎండి అలాం, ఉపేందర్ జహీదా సూరయ్య మాసూబి ఇస్మాయిల్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌హెచ్ నగర్‌లో..**

భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను ఆదివారం 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఏరియా నాయకులు గన్నేరుల ప్రభాకర్, సిలివేరు పరంజ్యోతి, బోలే కరుణాకర్, జూపాక ప్రకాష్, నవీన్, రాజేశ్వర్, యోగేశ్వర్, మల్లికార్జున్, రమాదేవి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ :** గొప్ప స్వాతంత్ర సమరయోధుడు షహీద్ భగత్‌సింగ్ అని ప్రొఫెసర్ ఆర్ గంగాధర్ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా విద్యార్థుల మూడవ మహాసభలు పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. వరంగల్ జిల్లా విద్యార్థుల మూడవ మహాసభలకు ఏఐడీఎస్ఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు బి మధు అధ్య క్షత వహించగా, ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ రాజ్, సత్యనా రాయణ వక్తలుగా హాజరయ్యారు. ప్రొఫెసర్ ఆర్ గంగాధర్ మాట్లాడారు. మూడో మహాసభల సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కమిటీలో వరంగల్ జిల్లా అధ్యక్షులుగా సురేష్, ఉపాధ్యక్షు లుగా బి మధు, కార్యదర్శిగా వెంకటేష్, ట్రెజరర్, ఆఫీస్ సెక్రటరీ గా తరుణ్ లను ఎన్నుకున్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు అతిథులు బహుమ తులను అందజేశారు.

**పర్వతగిరి :** అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ గుర్తు చేసుకోవాలని యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దరావత్ రాజేందర్ నాయక్ అన్నారు.ఆదివారం పర్వతగిరి మండ లంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలలో ముందస్తుగా షహీది దివాస్, పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభను నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం వీరికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ శ్రీశైలం మాట్లాడారు. దేశం కోసం మృత్యువును ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల, త్యాగాలను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల/కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

**కాశిబుగ్గ :** అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదమని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఖిలా వరంగల్ పడమర కోటలో న్యూ డెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు, గంగుల దయాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మద్రి మహేష్, రంజిత్, గంద్రతి హరిబాబు, గద్దల ప్రభాకర్, సుద్దాల వీరయ్య, ఎండీ ఖాన్, ఇనుముల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి :** యువత అవినీతిరహితమైన రాజకీయాల్లోకి రావాలని, రాజ్యాధికారమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో ఉచిత విద్య, వైద్యం ఉపాధి అవకాశాల కోసం గడపగడపకు వెళ్తామని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు బీసీ హక్కుల సాధన సమితి మండల కో కన్వీనర్ మేడిపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైనాల వీరస్వామి, సామల సునీల్, పరికి కోరనేలు, జక్కుల రవి, బూస కుమారస్వామి, మేడిపల్లి లక్ష్మణ్, ఐలయ్య దిండు బాబు, మనుగొండ బాబు, కనకం సాల్మన్, సదానందం, నరేష్, దిలీప్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.మండలంలోని రుద్రగూడెం గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ సుఖదేవ్ రాజ గురువు 94 వ వర్ధంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడియాల మనోహర్ మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఈర్ల రవీందర్, ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ వీర్ల గణేష్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, యాకుబ్ రెడ్డి, వక్కల శివ, రమేష్, గంగారపు లింగయ్య, ఈర్ల సుభాష్, పిండి సుమన్ పాల్గొన్నారు.

## మామిడి పండ్ల మార్కెట్ లో సౌకర్యాలు కల్పించాలి

### - మంత్రులు, ఎమ్మెల్యేకు ఛాంబర్ వినతి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ముసలమ్మకుంటలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్‌లో మౌలిక వసతులు కల్పించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, సలహాదారు వెల్ది చక్రధర్ తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఆవరణలో మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ముసలమ్మ కుంటలోని మామిడిపండ్ల మార్కెట్‌లో రోడ్లు విద్యుత్తు తాగునీటి వసతి భద్రత, తదితర సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తమ వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాశ్వత ప్రతిపాదికన మౌలిక సదుపాయాలు కల్పన కోసం రూ.30 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిఫారసు లేఖను సమర్పించడం జరిగింద న్నారు. ఈ లేఖపై సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగే శ్వరరావు మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు తగిన చర్యలు తీసు కోవాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పంపిణీ చేశారు. మండ లంలోని బూర్గుమళ్ల గ్రామంలో గ్రామ ముఖ్య నాయకులుతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. దౌలత్‌నగర్ గ్రామ శివారు టూక్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త అజ్మీర అరుణకు సీఎం సహాయనిధి చెక్కును అం దించారు. దౌలత్‌నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు దొనికి కొమురయ్య గత కొన్ని రోజులుగా కాలు గాయమై చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా అతని ఇంటికెళ్లి పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండి సర్వర్, బిసి సెల్ నాయకులు బందెల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలయ్య, కుమార్ స్వామి, సొసైటీ డైరెక్టర్ యాఖ్య నాయక్, బొబ్బాల మోహన్ రెడ్డి,శేషగిరి, స్వామి, కుమారస్వామి పూర్ణచందర్,కర్ణాకర్ రెడ్డి,ముంజ సాయిరాం, వంగ సాయికృష్ణ, పోకల శంకర్‌కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**నవతెలంగాణ-నెక్కొండ**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-76 విద్యా సంవత్సరం విద్యార్థులు 50 సంవత్సరాల అనంతరం గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50 వసంతాల అనంతరం కార్యక్రమం చేపట్ట డంతో విద్యార్థులు తమ చిన్ననాటి తీపి గుర్తులను నెమరే సుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురులు ఘటిక మల్లయ్య, ప్రధా నోపాధ్యాయులు కి.శే డింగిరి శ్రీనివాసాచారి కుమారుడు శేష పవన్‌కుమార్‌ను, కి.శే కోదూరి రామదాసు కుమారుడు అశోక్‌కుమార్‌ను సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు పురోగాభివృద్ధి కోసం కృషి చేయాలని తీర్మానించుకున్నారు. 65సంవత్సరాల వయస్సులో ఇతర జిల్లాలలో స్థిరపడినప్పటికీ తమ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొక్కుల కృష్ణమూర్తి, చింతకింద అశోక్, సంజీవరెడ్డి, కృష్ణారావు, కోల రాములు, నల్ల రాములు, చల్లా రఘోతమ్‌రెడ్డి, మదార్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రానికి చెందిన మాడుగుల యాకంతం, దోనికేన ఐలమ్మ ఇటీవల మరణించగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయ నతో పాటు పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమే శ్వరరావు, మాజీ ఎంపీటీసీ మాడు గుల రాజు, నాయకులు చీదురు తిరుపతి, నాగుల బాబు, కరిమిళ్ళ దుర్గారావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్, బరిగల వెంకటేశ్వర్లు, పెండ్యాల మురళి, మాడుగుల అఖిల్, ఆడెపు శ్రీనివాస్, పెండ్యాల శ్రీధర్, కక్కర్ల సాయిలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా

**నవతెలంగాణ-నెక్కొండ**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వివిధ ప్రభుత్వ రంగ సంస్థల, ప్రైవేట్ కంపెనీల యొక్క ఉత్పత్తులు, వ్యవసాయ అనుబంధ పరికరాలు పనిముట్లు యొక్క ప్రదర్శన స్టాల్స్ ప్రదర్శింపబోతున్నట్లు నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందే వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు, నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబడుతాయని, రైతులు వినియోగించుకోవాలన్నారు.



## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన రేవూరి

**నవతెలంగాణ-నర్సంపేట**

ఇటీవల మృతి చెందిన ఈనాడు పాత్రికేయుడు చలికంటి కొమరయ్య కుటుంబాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పరామర్శించారు.. జర్నలిస్టు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమురయ్య భార్య కూతురు కుమారుడిని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈనాడు పత్రిక కొమురయ్య ధర్మాన్ని నీతి నిజాయితీ నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేశారని రేవూరి అన్నారు. కొమురయ్య మృతి తీరనిలోటు అని కొనియాడారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | మార్చి 24, 2025 www.navatelangana.com

## వైభవంగా ఐలోని పెద్దపట్నం

**నవతెలంగాణ-ఐనవోలు**

మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం అంగరంగ వైభవంగా పెద్దపట్నం వేశారు. జాతర చివరి ఆదివారం బలిజ మేడలమ్మ, గొల్లకేతమ్మ సమేత మల్లికార్జునస్వామి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం 50,50 విస్తీర్ణంతో సుమారు ఆరవై మంది ఒగ్గు పూజారులతో పెద్ద పట్నం వేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దంపతులు, ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్, వినాయక్‌జోషి, అర్చకులు నందనం, భాను ప్రసాద్‌శర్మ, నందనం మధుశర్మ, పాతర్లపాటి నరేష్‌శర్మ నందనం మధుశర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్ ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్, మజ్జిగ రాజయ్య, మజ్జిగ అశోక్ తదితర. మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంపతులు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



## లౌకికవాదం, మతసామరస్యంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**నవతెలంగాణ-పరకాల**

లౌకికవాదం మతసామరస్యం పాటించుటలో తెలంగాణ దేశానికే ఆదర్శమని రకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-పరకాల**

పరకాల బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న నగరిగారి ప్రీతం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజాసంక్షణం కోసం పాటు పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి , కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, బొచ్చు మోహన్, గొట్టె రమేష్, బొచ్చు జెమిని, దుప్పటి సాంబశివుడు, బొచ్చు అనిల్, కోడెపాక రాకేష్, మంద నరేష్, జూపాక కిషన్, బొచ్చు రవికుమార్, కొండమల్ల రాజు, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.



## ముదిరాజుల రిజర్వేషన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నూతనంగా నియమించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వరంగల్ విచ్చేసిన సందర్భంగా మెపా ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హనంకొండలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సొసైటీల కోసం కృషి చేస్తానని, ముదిరాజ్ కార్పొరేషన్ కు తగిన నిధులను ఈ బడ్జెట్ లోనే విడుదల చేసేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని, మెపా లక్ష్యాలైన విద్యా ఉద్యోగ సాధికారత, ముదిరాజుల అభివృద్ధి కోసం సహకరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూముదిరాజ్ కార్పొరేషన్ నిధులను ప్రతి జిల్లాకు పంచి అభివృద్ధి పరిశీల కృషి చేయాలని, అందరిని ఐక్యం చేస్తూ ముఖ్యంగా ముదిరాజుల రిజర్వేషన్ కోసం ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ రాజబోయిన రాజన్న ముదిరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ హై కోర్టు అడ్వకేట్ డా. వినోద్ కుమార్, పల్లెబోయిన అశోక్, పులి రజనీకాంత్, శానబోయిన రాజకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పోతరవేణి రాజన్న, బోళ్ల అశోక్, పల్లెబోయిన కుమార్,మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ పాల్గొన్నారు.



## వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలో శాయంపేట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు శాయంపేట ప్రధాన చౌరస్తాలో బాణా సంచా పేల్చి సంబరాలు జరు పుకున్నారు. కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య వంగాల నారా యణరెడ్డి చేరుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం నారాయణరెడ్డి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ శాయంపేట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకరలు ఎల్లప్పుడు తనపై ప్రేమాభిమానం ఉంచాలని తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన దుర్గం పవన్ కళ్యాణ్ (24) బొతు మహేష్ (24) ఇద్దరూ చిన్ననాటి నుండి ఒకే తరగతిలో చదువుకుంటూ పదవ తరగతి వరకు కొనసాగించారు. ఆదివారం సీతంపేట గ్రామం నుంచి హసన్‌పర్తి మండల కేంద్రానికి వ్యక్తిగత పనుల మీద ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో హసన్‌పర్తి పెద్ద చెరువు మూల తిరుగుడు వద్ద టిప్పర్ లారీ ఢీకొని ఇద్దరు యువకులు అక్కడక్కడే మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పవన్ కళ్యాణ్‌ను, మహేష్‌ను హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి పట్టివేత

**నవతెలంగాణ-దామెర**

మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను నుంచి గంజాయిని పట్టుకున్నట్టు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. ఆదివారం ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచున్న క్రమంలో ఓగ్లాపూర్ గ్రామ బస్టాప్ సమీపంలోకి రాగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారివైపు పరిశీలించగా ఒడిషా రాష్ట్రానికి చెందిన బిషాల్ బీరో, ఓ మైనర్ ఇద్దరు నిషేధిత ఎండు గంజాయి ప్యాకెట్లతో ఉండగా వారిని పట్టుకుని వారి నుండి 19 కిలోల 510 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## గో ఆధారిత వ్యవసాయమే మేలు

**వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు**

**నవతెలంగాణ-దామెర**



రసాయన ఎరువులు, పురుగు మందులకు బదులుగా గో ఆదారిత వ్యవసాయమే మేలని వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు అన్నారు. దామెర మండలంలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన గో ఆధారిత వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో జెబిడి సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల మానవుల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. రసాయన ఎరువులు మానవ మనుగడకు ప్రమాదంగా మారిందని తెలిపారు. పంటలలో రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన పంట ఎక్కువ ఉత్పత్తి వస్తుందని వేస్తున్న భూసారాన్ని పీల్చి పిప్పి చేస్తుందని, భూసారాన్ని తగ్గించి రాబోయే కాలాలలో పంటలే పండకుండా పోతాయని అన్నారు. ఆవు మూత్రం పేడతో జీవావృతం కాషాయంల ద్వారా తయారు చేసుకుని వ్యవసాయం తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ తిరుపతిరావు, సాంబారి సమ్మారావు, నాయినేని సంపత్ రావు, పున్నం రాజిరెడ్డి వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం

**ప్రజల హక్కులను హరించేందకు బీజేపీ కుట్ర**

**సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని, ఎర్రబెల్లి స్వర్ణ**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని వరంగల్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి



ప్రకాశ్‌రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ హాజరయ్యారు. అనంతరంబీజేపీ పార్టీ, కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాకు ఇంచార్జ్‌లుగా జ్ఞానేశ్వం ముదిరాజ్, రాయల నాగేశ్వర్‌రావును నియమించారు. అనంతరం నాయిని, ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జూడోయాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని, గడిచిన 11ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగంపై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్వంద విధానాలపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వీడియోను తిలకించారు. సమావేశ అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై బీజేపీ ప్రభుత్వం అణచివేత

**ఆదివాసులకు చేస్తున్న అన్యాయాలపై శిక్షణ తరగతుల్లో మేధావులతో అవగాహన కల్పిస్తాం**

**కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఆదివాసి హక్కులను హరిస్తున్న బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదివాసులకు దిశా నిర్దేశం చేయనున్నాం ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంనాయక్ పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వచ్చే నెల13,14,15 హనుమకొండలో ఆదివాసులకు ప్రస్తుత పరిస్థితులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఆదివాసి హక్కులను హరిస్తున్న బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదివాసులకు దిశానిర్దేశం చేయనున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేసిన కుల గణన కేవలం బీసీ కులగలను మాత్రమే కాదు అన్ని కులాలను ఎవరి శాతం ఎంత అని నిర్ధారించాలన్నారు. బీసీ కులగనను బిజెపి తప్పు పట్టడం సిగ్గుమాలిన చర్య అని, ఆదివాసులకు బిజెపి చేస్తున్న అన్యాయాలపై శిక్షణ తరగతులలో మేధావులతో అవగాహన కల్పిస్తామని తెలిపారు. డీ లిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాలకే మేలు జరుగుతుందని, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దేశం కోసం పోరాడిన వారి చరిత్రను కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని, బీజేపీ కేవలం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతోనే ముందుకు సాగుతుందని విమ ర్శించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ బిలులు వెంటనే చెల్లించాలి

**టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్‌రావు**

**నవతెలంగాణ-సుబేదారి**

ఉద్యోగుల పెండింగ్ బిల్స్ అన్నింటిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్‌రావు అన్నారు. హనుమకొండ టీజీఓ భవన్‌లో హనుమకొండ,వరంగల్ జిల్లాల కార్యవర్గ సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. బకాయిపడిన డిఏలను మంజూరు చేసి నూతన పీఆర్‌సిని ప్రకటించాలని, ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో నగదు రహిత చికిత్స కోసం హెల్త్ కార్డ్స్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. శాఖల వారీగా ఉన్న వివిధ ఆర్థికేతర



సమస్యలు ముఖ్యంగా క్యాడర్ స్ట్రెంత్‌లను సవరించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. ఉద్యోగుల సమస్యల సాధనకు కేంద్ర సంఘం తీసుకునే అన్ని చర్యలకు సంపూర్ణ మద్దతునిస్తూ, కేంద్ర నాయకత్వం ప్రకటించే కార్యాచరణలో జిల్లాలోని అధికారులందరూ పాల్గొనాలని తీర్మానించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబందించిన అకౌంట్స్ జమ, ఖర్చులకు ఆమోదం తెలుపుతూ తీర్మానించి,టీజీవో భవన్ రెండవ అంతస్తు నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి, పూర్తి చేయడానికి సభ్యులందరూ తగిన సహాయ సహకారాలు అందిస్తామని తీర్మానించారు. టీజీవో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసే బాధ్యతలు హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు అప్పగిస్తూ తీర్మానించారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు,రాష్ట్ర కార్యదర్శులు కోలా రాజేష్ కుమార్, ఆసనాల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ రెడ్డి , కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాంరెడ్డి, ఫణి కుమార్ , కోశాధికారులు రాజేష్ కుమార్ , ఈగ వెంకటేశ్వర్లు రెండు జిల్లాల కార్యవర్గ సభ్యులతో పాటు మహిళా గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## అజంజాహి మిల్లు కార్మికులకు న్యాయం చేయాలి

**మేడే వరకు కార్మిక భవన్ స్థలాన్ని వారికి అప్పగించాలి**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**నవతెలంగాణ-నక్కలగుట్ట**

అజాంజాహి మిల్లు కార్మికులకు ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఎక్కడ స్థలం కోరితే అక్కడ ఇస్తామని హామీ ఇచ్చారని, కార్మికులను నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విమర్శించారు. ఆదివారం హన్మకొండలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నన్నపునేని మాట్లాడారు. కార్మికులకు న్యాయం



చేయకుండా కార్మిక భవనం సర్వే నెంబర్ మార్చి గొట్టిముక్కల నరేష్‌రెడ్డి అనే వ్యక్తికి అప్పగించారని, 2015లో కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తహసీల్దార్ ద్వారా సర్వే నెంబర్ మార్చారని, కార్మిక భవన్‌కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయిని ఆరోపించారు. వ్యవసాయ భూములను మాత్రమే మ్యుటేషన్ చేసే హక్కు ఉంటుంది. కానీ మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నెంబర్ ఉన్న భవనాన్ని మ్యుటేషన్ చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఇతరులకు ఇచ్చిన కార్మిక భవన్ భూమి హక్కుల అనుమతులను రద్దు చేసి, నిజనిర్ధారణ కమిటీ వేయాలని, మేడే వరకు కార్మికులకు న్యాయం చేయకుంటే, కార్మికులంతా నిరసన తెలుపుతూ వ్యక్తిగతంగా భవనాన్ని నిర్మించుకుంటారని అని అన్నారు. మేడే వరకు కార్మిక భవన్ స్థలాన్ని తిరిగి కార్మికులకు అప్పగించాలని, లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజంజాహి మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల పాలిటశాపంగా మారిన వేబిడ్జిలు

**రోడ్డు రైతుల ఆందోళన**

**నవతెలంగాణ దామెర**

దామెర మండలంలోని గూడపాడు ఊరుగొండ గ్రామాల మధ్య గల వే బ్రిడ్జిలలో నిత్యం కాంటాలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో ఇటీవల మొక్కజొన్న సీజన్ కావడంతో రైతులు మొక్కజొన్న కంకులను కాంటాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన రైతు తోట రాజేందర్ తను పండించిన హైటెక్ సీడ్ మొక్కజొన్న కంకిని అమ్మే క్రమంలో గూడెపాడు సమీపంలో గల మణికంఠ వే బ్రిడ్జిపై తూకం వేయగా 6495



క్వింటాళ్లు బరువు రాగా సమీపంలోని హనుమాన్ వే బ్రిడ్జిపై తూకం వేయగా 6330 క్వింటానుల బరువు వచ్చింది. రెండు వే బ్రిడ్జిల మధ్య ఒక క్వింటా 45 కిలోల తేడా రావడంతో అది గమనించిన రైతులు వద్ద ఆందోళనకు దిగారు. ఆదివారం సాయంత్రం 163 జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అదే దారిలో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు రాకేష్‌రెడ్డి వచ్చి రైతుల సమస్యను వింటుండగా పరకాల నుండి హనుమకొండకు వెళ్తున్న గ్రామంలో భారీగా వాహనాలు నిలిచి ఉండడంతో హుటాహుటిన ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్‌రెడ్డి రైతుల వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకుని వే బ్రిడ్జి వద్దకు వెళ్లి అధికారులకు ఫోన్లు చేసి సీడ్ కంపెనీ వారిని, వేబిడ్జి వారిని పిలిపించి రైతుల సమస్యను సర్దుబాటు చేయాలని కోరారు. తప్పు జరిగినట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో విజయోత్సవాలు

**నవతెలంగాణ-ధర్మసాగర్**

30ఏండ్ల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి, షెడ్యూల్ కులాల వర్గీకరణను సాధించుకోవడం జరిగిందని ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఆదివారం వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో



ఆమోదింపజేసిన సందర్భంగా మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ పాల్గొని మందకష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలా భిషేకం చేసి అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాల వారికి చేరుతలేవు అనే ఉద్దేశంతో,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా మొక్కవోని పట్టుదలతో నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ ,మండల ఉప అధ్యక్షులు సింగారపు పవన్ ,ఎం.ఎస్.పి మండల ఉపాధ్యక్షులు గంగారపు చేరాల మాదిగ, ఎంహెచ్‌పిఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

త్రైత సిద్ధాంత భగవద్గీత విశ్వావసు నామ సంవత్సర కాలసూచికలు తెలుగు ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదగా ఆమె నివాసంలో ఆవిష్కరించారు. మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన పశపతినాథ్‌స్వామి ఆలయ ప్రధాన అర్చకులు దూపదీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి మండల అధ్యక్షులు త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి ఉగాది కాలసూచిక క్యాలెండర్ (త్రైత శకం-47)ను పంపిణీ చేశారు. అనంతరం సిద్ధాంతి మాట్లాడుతూ ఆత్మజ్ఞానం తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకములసారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కారం మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి, స్వామి వారు రచించినట్టు తెలిపారు. కొండా సురేఖ ఆసక్తిగా కాలసూచికలో విషయాలను అడిగి తెలుసుకుని, తెలుగు భాష కనుమరుగై పోతున్న సమయంలో స్వచ్ఛమైన తెలుగు భాషలో కాలసూచికలో అందించిన స్వామివారికి ప్రత్యేక ధన్యవాదాలు తెఇపారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు శ్రీసదానిరంజన్ పాల్గొన్నారు.



## దేవాదుల పంప్‌హౌస్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

దేవాదుల ప్రాజెక్టు మూడో దశ కింద దేవన్నపేటలో నిర్మించిన పంప్‌హౌస్ నుంచి ధర్మసాగర్ చెరువులోకి నీటిని ఎత్తిపోయడానికి ఇటీవల రాష్ట్ర మంత్రులు ప్రారంభోత్సవానికి వెళ్ళిన సమయంలో మోటార్లు మొరాయించడంతో వారు వెనుతిరిగిన సంగతి తెలిసినదే. కాగా బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పంపుహౌస్‌ను సందర్శించారు. సందర్శన కోసం వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు కొద్దిసేపు అడ్డుకున్నారు. తర్వాత బీఆర్ఎస్ నాయకులు వెళ్లి పంపు హౌస్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టు మూడోదశ పంప్‌హౌస్ నుంచి రెండు రోజుల్లో మోటార్స్ ఆన్ చేసి ధర్మసాగర్ చెరువులోకి నీటిని విడుదల చేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు బీఆర్ఎస్ నాయకులకు తెలిపారు. ఆస్ట్రియా నుంచి నిపుణులు రావడంతో మరమ్మతులు పూర్తి అయినట్టు అధికారులు తెలిపారు. దీనితో నీటి విడుదలకు రంగం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు, దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్యరాకేష్ రెడ్డి, బండి రజినీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 'మేకల రమేష్'కు 'కొండమల్ల' పరామర్శ

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ జూనియర్ సహాయకులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం హసన్ పర్తిలోని ఆయన ఇంటికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోషియేష రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి తదితరులు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కొండమల్ల రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారిగా, నామకరణం చేసి జిఓ 41విడుదల చేయడం హర్షనీయమని, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా నరసింహనాయక్, హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర మురళీ, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల కిషోర్, విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి నల్లా నరేందర్‌రెడ్డి, మేకల రమేష్ మామ పందుగల చంద్రయ్య తదితరులు ఉన్నారు.




## కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

**చైర్మన్ శివ సాని ప్రవీణ్ రవీంద్ర**

**నవతెలంగాణ-ధర్మసాగర్**

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానం చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పారం గ్రామములోని శ్రీ ముఖ్య నాథ స్వామి దేవాలయం అభివద్ధి మరియు ఉత్సవాల విషయమై గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 30 ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తొలిసారిగా ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం, ముఖ్యనాథస్వామి వారితో పాటుగా శ్రీ బద్ది పోచమ్మ తల్లికి ఉగాది పచ్చడి బోనం సమర్పణ జరుగుతుందని తెలిపారు. ఆలయ పునః ప్రాణ ప్రతిష్ట తరువాత ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఏప్రిల్ 6న మొదటి సారిగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మీ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు మేకల విజయ్ కుమార్, పెద్ది శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ అన్నం లక్ష్మీనారాయణ, ఆలయ పునఃనిర్మాణ వ్యవస్థాపక చైర్మెన్ శివసాని ప్రవీణ్, బోళ్ల శ్రీనివాస్, మేకల శ్రీకాంత్, బొనగాని రవి, మోడెం రవి, కోతి సాంబరాజు, కాశిరెడ్డి తిరుపతి రెడ్డి, వేములకొండ సారయ్య,గడ్డం రాజయ్య, ఎర్ర చేరాలు, మద్రిపల్లి వెంకన్న, రాజయ్య, కుమార్, గై రవి,గుంటి రవి, కందుకూరి రమేశ్, కుమార్, మల్లేష్, బోడ ఐలయ్య, వజ్ర వీరన్న, నరసింహా స్వామి, రాములు, కొమురయ్య, పేరం యాదగిరి, ల్యాగ రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సన్నబియ్యం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

**వీర మల్ల రంజిత్ రెడ్డి**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి తెలిపారు. ఉగాది రోజున సూర్యాపేటలోని మట్టపల్లి ఆలయం నుంచి పేద ప్రజలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అల్లిగూడెంలో ఘనంగా వనభోజనాల పండుగ





**నవతెలంగాణ -తాడ్వాయి**

మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధి ఆదివాసీ గ్రామం అల్లిగూడెంలో వన భోజనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పొలిమేరలో ఉన్న అటవీ ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. నంతరం వంట వార్పు చేసుకుని గ్రామంలోని గ్రామస్తులు, మహిళలు, ప్రజలందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు. పెద్దలు సాంప్రదాయంగా పెట్టిన వనభోజనాలు ఐక్యమత్యానికి చిహ్నం గా నిలిచాయని పలువురు కొనియాడారు.

## ఎన్సీఈఆర్టీ జాతీయ కౌమార విద్యా సదస్సుకు డాక్టర్ రామయ్య ఎంపిక



**నవతెలంగాణ - ములుగు**

తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, మనో వైజ్ఞానిక వేత్త డాక్టర్ కందాల రామయ్య జాతీయస్థాయిలో వికసిత్ భారత్ కోసం 'కౌమార విద్యా సమస్యలు, సవాళ్లు, పరిష్కారాలు' అనే జాతీయ సదస్సులో తన పరిశోధన పత్రాన్ని సమర్పించేందుకు ఎంపికయ్యారు. భోపాల్‌లో మార్చి 24, 25, తేదీలలో ఎన్సీఈఆర్టీ నిర్వహించనుంది. కౌమారదశలో గల బాలికలలో ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. జాతీయ మెంటర్, జాతీయ, రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా విద్యా రంగానికి డాక్టర్ రామయ్య సేవలందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ప్రతినిధిగా జాతీయ సదస్సుకు రామయ్య ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాధికారి జి పాణిని, అకడమిక్ మానిటరింగ్ అధికారి కె మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుండ భాస్కర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అభినందించారు.



## కసిరెడ్డి బ్రదర్స్ చేయూత

- **శివాలయయం నిర్మాణానికి రూ.1,50,516 విరాళం**

**నవతెలంగాణ-చిట్యాల**

శివాలయ నిర్మాణం కోసం కసిరెడ్డి బ్రదర్స్ చేయూతనందిం చారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో పున నిర్మిస్తున్న శివాలయం కోసం ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం రూ.1,50,516 విరాళం అందజేసి వారి కుమారు లు కృష్ణారెడ్డి, రత్నాకర్ రెడ్డి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి బ్రదర్స్ మాట్లాడుతూ నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో నూతన శివాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులంతా ఏకమై భక్తుల నుండి విరాళాలు సేకరిస్తుండగా తమవంతు తమ తండ్రి పేరిట వచ్చిన విరాళం అందజేసినట్లు తెలిపారు. శివాలయం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మందల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, కొక్కుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్నా.. పట్టించుకోరా ?



**నవతెలంగాణ-గోవిందరావుపేట**

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భానుడి ప్రతాపానికి భూగర్భ జలాలు పడిపోతున్నాయి. బోర్లు, బావుల్లో నీరు అడుగంటిపోతోంది. ఫలితంగా సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచక అల్లాడుతున్నారు. పంటకు పెట్టిన పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని, ఆశించిన దిగుబడి కూడా రాదని బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. ఇందుకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల రైతులే నిదర్శనం.

గోవిందరావుపేట మండలంలో గుండ్లవాగు ప్రాజెక్టు ఉంది. సుమారు 4వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం

### మరోవైపు ఫారెస్ట్ అధికారుల కక్ష సాధింపు !

**దిక్కు తోచని స్థితిలో బాధిత రైతులు ఆదుకోవాలని వేడుకోలు**

ప్రాజెక్టులో నీరులేదు. దీంతో బోర్లు, బావులు ఎండిపోతుండడంతో చిన్న, సన్నకారు రైతులు ఆందోళన చెదుతున్నారు. ముఖ్యంగా మొద్దులగూడెం గ్రామం రాంపూర్ సర్వేనెంబర్-41, కర్లపల్లి రెవెన్యూ 91, 175, 94, 171 రెన్యూ భూముల్లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. ఈ క్రమంలో పంటలు కాపాడుకునేందుకు బోర్లు వేసుకుంటుంటే పస్రా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. 50ఏండ్ల క్రితం ప్రభుత్వం భూములు ఇచ్చిందని, పట్టా పాస్ బుక్‌లో ఉన్నామని, బ్యాంకు రుణాలు ఇస్తున్నారని, గతంలో ఏ ఫారెస్టు అధికారులు ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని చెబుతున్నారు. 2013లో ప్రభుత్వ భూమి 7వ విడత అసైన్మెంట్ ల్యాండ్ మండలంలో రెవెన్యూ అధికారులు అప్పటి ఎమ్మెల్యే ములుగు సీతక్క చేతుల మీదుగా సుమారు 400 మంది రైతులకు పట్టా పాస్ బుక్కు ఇచ్చారని, ప్రస్తుతం పస్రా ఫారెస్ట్ ఆఫీసర్స్, పస్రా రేంజ్ అధికారి మాధవి సీతల్, ఎఫ్ఎస్ఓ సుజాత గత రెండేండ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. కేసులు నమోదు చేస్తామంటూ భయాందోళనకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.

**పంటల్ని కాపాడాలి : మొద్దులగూడెం రైతులు**

చేతికి అందం వచ్చిన పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం కల్పించుకొని చర్చించి నీరందేలాచర్యలు చేపట్టాలని మొద్దులగూడెం రైతులు కోరుతున్నారు. అటవీ అధికారుల కక్ష సాధింపు చర్యల వల్లే తాము పంట నష్టపోతున్నామని అభిప్రాయపడుతున్నారు. మంత్రి సీతక్క జిల్లా అటవీ అధికారితో మాట్లాడినా, జిల్లా అటవీ అధికారి రైతులకు భరోసా కల్పించినా స్థానిక పస్రా రేంజ్ అధికారి లిఖితపూర్వకంగా హామీ వస్తేనే తప్ప ఊరుకునేది లేదంటూ పంట పొలాలను ఎండబెడుతోందని ఆరోపిస్తున్నారు. మంత్రి మరోసారి చొరవ తీసుకొని పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరుతున్నారు.

**అటవీ అధికారుల కక్ష సాధింపుతోనే...**

ఇప్పటికే చాలా పెట్టుబడి పెట్టాను. మరో నెల రోజుల వ్యవధిలో పంట పూర్తి అవుతుంది. ఈ దశలో పంటలు ఎండిపోతుంటే రైతులు నిద్రపట్టక ఆందోళన చెందుతున్నారు. భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న మాకు అటవీ అధికారుల పనితీరు షరాఘతంలా మారింది. అటవీ అధికారుల కక్ష సాధింపు చర్యల వల్లే పంట నష్టపోతున్నాం. ఏడేండ్లుగా అటవీ క్షేత్రాధికారిగా విధులు నిర్వర్తిస్తూ రైతుల కుటుంబాలతో చెలగాటమాడుతోంది. మా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.



-రుద్రారపు సాయిబాబా, మొద్దులగూడెం గ్రామ రైతు

# నిరుపయోగమేనా ?

**అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా డబుల్ బెడ్రూం ఇండ్లు**



**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఇండ్లు నిర్మించి వదిలి వేయడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి. రాత్రి అయితే చాలు ఆ ప్రాంతంలో యువకులు అసాంఘిక కార్యక్రమాలు చేపడుతూ మత్తు పదార్థాలను సేవిస్తున్నారు. గత ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ ప్రతిష్టాత్మకంగా దాదాపు 93 డబల్ బెడ్ రూమ్‌లను నిర్మించింది. ఆ ఇంటి నిర్మాణాలను ఇటుక లేకుండా నూతన టెక్నాలజీతో నిర్మించారు. కాంట్రాక్టర్ నష్టం వస్తుందని 80శాతం వరకు నిర్మించి వెళ్లిపోయాడు. అప్పటి నుండి అవి నిరూప యోగంగానే ఉండడంతో ఆ ప్రాంతంలో చెట్లు పొదలు ఏపుగా పెరిగి భయానకంగా దర్శనమిస్తోంది. గ్రామంలో నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు. కాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి తన సొంత నిధులతో పూర్తి చేయించి నిరుపేదలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు.

# కూలీలుగా మారిన ఆటో డ్రైవర్లు

**నవతెలంగాణ-మహాదేవపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లకు ఎలాంటి గిరాకి లేక కూలీలుగా మారుతున్న పరిస్థితి నెలకొంది. మహాదేవపూర్ మండల వ్యాప్తంగా 550 ఆటోలు ఉండగా ప్రస్తుతం 350 ఆటోలు నడుస్తు న్నాయి. మిగతా వారందరూ కూలీలుగా మారి జీవనం వెలిబుచ్చు తున్నారు. గతంలో రోజుకు రూ.1000 దాకా రాగా, ప్రస్తుతం రూ.300 పడడం గగనంగా మారిందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోజు రూ.200 డీజిల్ పోను మిగతా రూపాయలతో కుటుంబం గడిచేదని చెబుతున్నారు. ప్రస్తుతం రోజూ రూ.200 నుండి రూ.300 మాత్రమే వస్తుందని, డీజిల్ పోను మిగతా డబ్బులతో కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందన ఆవేదన చెందుతున్నారు.



ఈక్రమంలోనే రాపెల్లికోట గ్రామానికి చెందిన బల్ల సుధాకం, మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు ఎండి గులాం, రాము, సెమెన్, రమేష్, తదితర ఆటో డ్రైవర్లు గిరాకి లేక వారి ఆ టోలను ఇంటి వద్దే పెట్టుకొని కూలీలుగా మారారు. మిర్చి పంట తొక్కడం, ఇతర భవన నిర్మాణ రంగాల్లో కూలీలుగా వెళ్తూ జీవనం గడుపుతున్నామని చెబుతుఅన్నరు. ప్రభుత్వం ఏటా ఆటో డ్రైవర్లకు రూ.12000 ఇస్తామని చెప్పినా, రాష్ట్ర బడ్జెట్లో ఆటో డ్రైవర్లకు డబ్బులు కేటాయించలేదని ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తమ సమస్యలు పరిష్కరించి జీవన భృతి కల్పించాలని వేడుకుంటున్నారు.

**ప్రతి నెలా రూ.3000 ఇవ్వాలి**

ప్రస్తుత పరిస్థుతుల్లో ఆటోలు నడపడం కష్టంగా మారింది. పొద్దంతా అడ్డామీది ఉన్నా కూలీ గిట్టడం లేదు. గిరాకి లేక రోజు రూ.300 దొరకడం కష్టంగా ఉంది. దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. ప్రభుత్వం స్పందించి కనీసం ప్రతినెల రూ.3000 అయినా ఇవ్వాలని కోరుతున్నాం.



మండల ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు ఎండి అక్రమ్

## షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం

- **రూ.10 లక్షల ఆస్తి నష్టం**



**నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)**

షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిళ్లు అగ్ని ప్రమాదానికి గురై బుగ్గిపాలైన సంఘటన కాటారం మండలంలోని దెవరాంపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితురాలు జిముడ దుర్గమ్మ వివరాల ప్రకారం దుర్గమ్మ గ్రామంలో తెలిసిన వారి ఇంట్లో నిద్రపోతున్న క్రమంలో ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో నుంచి భారీగా పొగ, మంటలు వచ్చాయి. గమ నించిన గ్రామస్తులు కేకలు వేస్తూ ఇంటియజమాని దుర్గమ్మకు సమాచారం ఇచ్చారు. మంటలు అర్పడానికి మంథని అగ్నిమాపక అధికారులకు సమా చారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగిం ది. అప్పటికే ఇల్లు మొత్తం కాళీపోయి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో రూ.1.50 లక్షల నగదు, రెండు తులాల బంగారం, 20 తులాల వెండి, 2 క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సరుకులు, వస్తువులు బుగ్గిపాలైనట్టు బాధి తురాలు కన్నీరుమున్నీరైంది. రూ.10లక్షల నష్టం జరిగి కట్టుబట్టలతో రోడ్డు న పడ్డానని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితురాలుతోపాటు గ్రామ స్తులు కోరుతున్నారు.

## శాత్రజ్‌పల్లిలో దొంగల బీభత్సం

- **తాళం వేసిన ఇంట్లో చోరీ**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి శాత్రజ్ పల్లిలో దొంగలు బీభత్సం సృష్టించారు. బిర్క లక్ష్మీ అనే రైతు కూలి ఇంట్లో ఆదివారం మిట్ట మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకున్నారు. బాధితురాలు కూలి పనులకు వెళ్లింది. పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగిలి కనిపించడంతో లబోదిబోమంటూ కన్నీరుమున్నీరైంది. గ్రామస్తులు వెంటనే కొయ్యూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ చోరీలో 15 తులాల వెండి గోలుసులు, రూ.20 వేలు నగదు, ఒక పుస్తె తదితరవి దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

## కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలి

- **నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు**



**నవతెలంగాణ-భూపాలపల్లి**

కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంజూరు నగర్ ప్రాం తంలో పింక్ బ్లూస్ బ్యూటీ పార్లర్ అనే ఒక కార్పొరేట్ సెలూన్, పార్లర్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందన్న తరుణంలో ఆదివారం కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, శాంతియుత ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్, జిల్లా గౌరవ సలహాదారులు కురిమిళ్ళ శ్రీని వాస్ మాట్లాడారు. నాయీబ్రాహ్మణులు కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీ వనాన్ని సాగిస్తున్నారని, ఇప్పుడు వివిధ బ్రాంచెస్, కార్పొరేట్ సెలూన్ పార్లర్‌ల పేర్లతో ఇష్టానుసారంగా షాపులు పెడుతూ వారి కడుపు కొడు తున్నారని అన్నారు. వారిని కులవృత్తి నుండి వేరు చేసే ప్రయత్నం జరు గు తుందన్నారు. వెంటనే కార్పొరేట్ సెలూన్లను తొలగించకేంటే ఎంతటి పోరా టానికైనా సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే నిరసన దీక్షలకైనా ఆమ రణ నిరాహార దీక్షకైనా సిద్ధపడి ఉన్నామని హెచ్చరించారు. అధికారులు ప్ర జాప్రతినిధులు, ప్రజలు తమ న్యాయ పోరాటానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కనూర్ బిక్షపతి, జిల్లా కోశాధికారి గిద్దమారిసుధాకర్, మండల అధ్యక్షులు మంతెన భూమయ్య, మండల ప్రధా న కార్యదర్శి గిద్దమరి రమేష్, కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి వంగపల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**రూ.13.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**నవతెలంగాణ-గణపురం**

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.13.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించేలా చూస్తానని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నరలోపే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. బీసీ రిజర్వే షన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని అన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు.

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**

కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం గ్రామ





పంచాయతీ కార్యాలయంలో రూ.6.91.26.525 విలువైన జంబో చెక్కులను మహిళా సంఘాలకు అందజేసి ఆయన మాట్లాడారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా మొదటిసారి మహిళా సంఘాలకు రుణ భీమా, ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పెట్రోల్ బంకులు, మీసేవ, క్యాంటిన్లు, తదితర యూనిట్లు మహిళలకు అందిస్తామన్నారు. మహిళా సంఘాలు అభివృద్ధి చెందేందుకు వడ్డీ లేని రుణాలు అందిస్తామ న్నారు. మహిళల కోసం మహిళ సమైక్య కార్యాలయాలు నిర్మిస్తామన్నారు. చిన్న సంఘాల కోసం గ్రామానికి ఒక బిల్డింగ్ తన నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి. డిఆర్‌డిఓ పిడి నరేష్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపా క రాజేందర్, ఏపీఎం ఇమామ్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో సేవకు మరో పేరు 'ఐటీ మాస్టర్స్' !

- **మానవతా సేవకు నిలువెత్తు నిదర్శనం వేముల శంకర్**
- **అంతర్జాతీయ గుర్తింపు.. డాక్టరేట్ పురస్కారం**





**నవతెలంగాణ-భూపాలపల్లి**

మానవతా సేవకు నిలువెత్తు నిదర్శనం వేముల శంకర్. 14ఏండ్లుగా రక్తదాన క్యాంపులు ఏర్పాటు చేసి 5000 యూనిట్ల రక్తసేకరణ చేశారు. అవయవ దానంపై ప్రచారం నిర్వహిస్తూ... నేడు డాక్టరేట్ పురస్కా రానికి ఎంపికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెం దిన వేముల శంకర్ 2010 లో మొదటి రక్తదానం చేశారు. అప్పట్లో రక్తదానం చేయాలంటే ప్రజల్లో ఎన్నో అపోహలు, భయాలు ఉండేవి. ఇవి తొలగించేందుకు, ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తూ, రక్తదానం చేయడమే కాకుండా, ఇతరులను ప్రేరేపించడం మొదలు పెట్టారు. విద్య కోసం 8,900మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి 5000 యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేశారు. ఈ సేవకు గుర్తుగా ప్రతి రక్తదా తకు మొక్క నాటే వినూత్న ఆలోచన ప్రారంభించి, ఇప్పటి వరకు 5000 మొక్కలు నాటించారు. రక్తదానం ఆరోగ్యానికి మంచిది, అది ప్రాణదానం కూడా అని అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ సహకారంతో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఇప్పుడు అవయవదానం పై ప్రచారం చేస్తున్నారు. తక్కువ సమయంలో రక్తదాతల డేటా బేస్, అవయవదానం చేయదలచిన వారి నమోదు, అత్యవ సర వైద్య సేవల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందిస్తున్నా రు. కాగా, సమాజ సేవలో విశేష కృషి చేసినందుకు ఏషి యా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ కింద డాక్టరేట్ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ అవార్డును ఏప్రిల్ 17, 2025న సౌత్ ఇండియాలో నిర్వహించే కార్యక్రమంలో అందజేయనున్నట్లు వేముల శంకర్ తెలిపారు.

## చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండల కేంద్రంలోని గోవిందరావుపేట, దుంపెల్లిగూడెం, పస్రా, బుస్సాపూర్, లక్నవరం, చల్వాయి గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం 9మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3,69,000 విలువైన చెక్కులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, మండల అధ్యక్షురాలు మద్దాల నాగమణి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ కట్టడాలు అద్భుతం

- **వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు**

**నవతెలంగాణ - ములుగు**

కాకతీయుల కట్టడాలు చాలా అద్భుతమని, ప్రపంచంలోనే మరో వింతగా రామప్ప కనిపిస్తుందని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు కొనియాడారు. కాకతీయ యూనివర్సిటీలో జరిగిన రెండు రోజుల సెమినార్ ముగించుకొని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ సంకినేని వెంకట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. సమ్మక్క సారలమ్మ జాతర ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. రామప్ప, సమ్మక్క-సారలమ్మ జాతర ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసే విధంగా పుస్తకాలను తయారు చేసి ప్రపంచానికి అందిస్తామని తెలిపారు. వరంగల్‌లో కాకతీయుల పరిపాలన చాలా అద్భుతమని, గొలుసుకట్టు చెరువులు , వారు నిర్మించిన దేవాలయాలు తరతరాలుగా చరిత్రలో నిలిచిపోయేలా నిర్మించడం వారి పాలనదక్షతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోవడంలో విఫలమైనట్టు చెప్పారు. భవిష్యత్తులో అభివృద్ధికి నిధులు కేటాయించి దేశంలోనే ప్రాముఖ్యమైన ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని కోరారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ జాతరగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. గోవా రాష్ట్ర ప్రొఫెసర్ ప్రకాష్ దేశాయ్, తమిళనాడు ప్రొఫెసర్ లక్ష్మణన్,కేరళ రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ జోష్ జార్జి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ శ్రీనివా సులు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ, యూ నివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అంకిళ్ళ శంకర్, కలిపిండి వినోద్, చేరాల శివప్రసాద్, అట్ల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 'సీసీటీవీ'లతో భద్రత పెరుగుతోంది : ఎస్సై

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

సీసీటీవీ కెమెరాలతో భద్రత మరింత పెరుగుతుందని పస్రా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎ కమలాకర్ అన్నారు. ఆదివారం మండలం లోని పస్రా చౌరస్తా తెలంగాణ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఎస్ఐ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామం లోని ప్రధాన ప్రాంతాల్లో ఇవి ఉండటం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు, ప్రజల భద్రతను మరింత మెరుగుపరచేందుకు వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, యువత ఈ కార్యక్రమానికి సహకరించడంతోపాటు భద్రతను పెంపొందించే దిశగా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంప్లెక్స్ వ్యాపారులు అశోక్ పటేల్, సదానందం, శ్రవణ్, సురేష్, తిరుమల్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాతకు సన్మానం

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతకు రఘునాథపల్లిలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, లింగాలఘనపురం మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దారం అశోక్, వాసవి క్లబ్ అధ్యక్షులు శివరామ్‌కృష్ణ పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా రమేష్‌గౌడ్ నియామకం

**నవతెలంగాణ-పాలకుర్తి**



మలిదశ ఉద్యమ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన నలమాస రమేష్ గౌడ్‌ను నియమిస్తూ ఆదివారం ఆఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా చైర్మన్ సందగిరి రజనీకాంత్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ . ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్ మొలుగురి యాకయ్య గౌడ్‌తో పాటు ఉద్యమకారుల ఫోరం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సీసీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

**నవతెలంగాణ-జఫర్‌గడ్**

మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం సీడీఎఫ్, ఎస్‌జీఎఫ్ నిధులు రూ.55 లక్షల నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీసీ రోడ్ పనులను పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ గ్రామ ప్రజా అభివృద్ధి పై పట్టు విడవకుండా ఓబులాపూర్ గ్రామ ప్రజలకు అభివృద్ధిలో ముందంజలో ఉంచారు. ఎమ్మెల్యే మాట ప్రకారంగా గతంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం చేయిస్తునందుకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజాండ్డి, కుమారస్వామి, డైరెక్టర్ వాంకుడోత్ శంకర్, నాయకులు వంగాల దయాకర్, గబ్బేట శివయ్య, మొగులగాని రవి, బురుగు రాజు, లోంక మహేందర్, రాజు, అజ్జూరి వెంకన్న, అవధూత కృష్ణమూర్తి, గబ్బెట దేవదాస్, అలగోజు శేఖర్, మొగలగాని అశోక్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన ఎస్సై లింగారెడ్డి

**నవతెలంగాణ-పాలకుర్తి**



ఆత్మరక్షణ కోసం విద్యార్థులు కరాటే పట్ల శ్రద్ధ చూపడం అభినందనీయమని ఎస్సై మేకల లింగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవపురం ప్రాథమిక పాఠశాలలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు ఎస్ఐ లింగారెడ్డి ఫ్రూట్ జ్యూస్‌తో పాటు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కరాటే పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**నవతెలంగాణ-బచ్చన్నపేట**



వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రం బస్టాండ్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చడానికి సీఐ అబ్బయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వాస్విక్ చైర్మన్, వైస్ చైర్మన్,ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల రమేష్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పిల్లి ఆంజనేయులు, మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువ పనులు పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

**నవతెలంగాణ-జఫర్‌గడ్**




దేవాదుల వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నిరందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అన్నారు. మండలంలోని ముగ్దున్ తండా నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రకి పార్టీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్ర ని ప్రారంభించారు. మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీటిని ఇస్తాం, చివరి ఆయకట్టువరకు సాగునీటిని అందిస్తామని రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారని, పూర్తి చేయడం మరిచారన్నారు. కాని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటదని అనుకుంటే మెట్ట ప్రాంతమైనా జనగామ జిల్లాకు మొండి చేయి చుపడం తప్పా పరిష్కరించిందిలేదన్నారు. దేవాదుల వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నీరందించడంలో విఫలమైందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి ఉప్పుగళ్ళు నుండి పాలకుర్తికి పోయే వరద కాలువ నిర్మాణ పనులు సత్వర్వమే నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీటిని సకాలంలో అందించాలని. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయపడాతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్, జిల్లా నాయకులు అది సాయన్నా, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్యలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి యాకుబ్ పాషా,పెండ్యాల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, కూరపాటి చంద్రమౌళి, అన్నెపు అజయ్, మంద బుచ్చయ్య, కుక్కల శోభా, జువారి భద్రమ్మ, అరుణ, జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్, యువజన సంఘం నాయకులు ఎ.విష్ణు, గడ్డి పెద్దరాజు, ఎర్రం సతీష్, మోడెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..





- ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..
- సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కడియం

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

ఇన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ ఇప్పుడే గుర్తుకొచ్చిందా అని దేవాదుల కాలువలు పూడికతో, చెట్లు పెరిగి, అధ్వానస్థితిలో ఉన్నా పట్టించుకోనోళ్ళు ఏ మొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళ్తున్నారని ప్రశ్నించారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాడు, కాలువలలో తట్టెడు మట్టి తీయని వాడు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గుండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.17లక్షల 01వేయి 972 విలువగల చెక్కులు, 57మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.19లక్షల 8 వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తంగా 74మంది లబ్ధిదారులకు రూ.36లక్షల9వేల 972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థికసాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్దపీట వేస్తూ రూ.23 వేల కోట్ల నిధులు కేటాయించిదన్నారు. దేవాదుల పెండింగ్ పనులను ఏడాదిలోగా పూర్తిచేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఏడాదిలోగా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని కేవలం నియోజకవర్గ అభివృద్ధి ఏకైక ఎజెండా అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఎఎంసీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, నాయకులు పోగుల సారంగపాణి, వెంకట్‌రెడ్డి, లబ్ధిదారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమానికి పెద్ద పీట

**జఫర్‌గడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదిదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆర్‌డీవో వెంకన్న నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. . ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ డైరెక్టర్ సురేష్, బాబు, తహసీల్దార్ శంకరయ్య, డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలరామస్వామి, దేవేందర్, ఎంపీడీవో సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పల్లాను కలిసిన నెల్లుట్ల ఫౌండేషన్

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని నెల్లుట్ల ఫౌండేషన్ సభ్యులు ఆది వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ఏప్రిల్ నెలలో నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి ంచే సురభి సాయి సంతోషి నాట్య మండలి, దశాబ్ది ఉత్సవ వేడుకల్లో పాల్గొనాలని, ఉభయరాష్ట్రాల స్థాయి లో అత్యంత ఉన్నతంగా అంగరంగ వైభవంగా జనగామ జిల్లా కేంద్రంలో సురభి బృందముచే ప్రప్రథమంగా కనులపండువగా జరిగే ఈసాంస్కృతికోత్సవాన్ని ఫలప్రదం చేయాలని కోరుతూ ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ "నెల్లుట్ల రవీందర్ రావు, ఆర్గనైజర్ సురభి సంతోష్ కార్తీక్, పెండెం ఫౌండేషన్ అధిపతి పి.సత్య నారాయణ, సంఘ సేవాభిలాషి విరామ ప్రభుత్వ ఉద్యోగి మనోహర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అసలైన ఉద్యమకారులతో కమిటీలు వేయాలి

- ఉద్యమకారుల జేఏసీ మండల కన్వీనర్ యాకన్న

**నవతెలంగాణ-పాలకుర్తి**



తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న అసలైన ఉద్యమకారులతో మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మండల కన్వీనర్ పస్నీరు యాకన్న డిమాండ్ చేశారు. ఆదివారం యాకన్న పాలకుర్తిలో మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన అసలైన ఉద్యమ నాయకులను విస్మరించి ఉద్యమంతో సంబంధంలేని వ్యక్తులతో తెలంగాణ ఉద్యమకారుల పేరుతో కమిటీలు వేయడం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో కమిటీలు వేస్తున్నారని, తెలంగాణ ఉద్యమానికి ఫోరం కమిటీ సభ్యులకు సంబంధం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఏపార్టీకి సంబంధం లేదని తెలిపారు. పదవుల కోసం తెలంగాణ సాధన ఉద్యమకారులను పావులుగా వాడుకోరాదని హితవు పలికారు.

# రోడ్డు పక్కనే.. ప్రమాదకరంగా బావులు..!



### పట్టించుకోని అధికారులు

**నవతెలంగాణ-పాలకుర్తి రూరల్**

మండలంలోని బమ్మెర గ్రామం నుండి జఫర్ గడ్ మండలం తమ్మడపల్లి (జి)వరకు రోడ్డు విస్తరణ చేపట్టారు. బమ్మెర దుబ్బ తండా (బి ) గ్రామాన్ని ఆనుకొని రెండు వ్యవసాయ బావులు ఉన్నాయి. సింగిల్ రోడ్డు ఉన్నప్పుడు రోడ్డుకు కాస్త దూరంలో బావులు ఉండేవి. డబుల్ రోడ్డు గా విస్తరణ తర్వాత బావులను ఆనుకొని తారు రోడ్డు విస్తరించినది. బావికి రోడ్డుకు కేవలం రెండడుగుల దూరంలో మాత్రమే ఉన్నాయి. రాత్రిపూట వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు బావులు గుర్తించే విధంగా లేవు. రాత్రిపూట ప్రయాణించే వాహనాలు బావిలో జారి పడే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. రోడ్డు విస్తరణ సందర్భంగానే బావుల ప్రక్కన రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ కార్యక్రమం జరుగుతున్నందున అధికారులు వెంటనే చొరవ తీసుకొని ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



### బీటీ అంచు నుండి రెండు అడుగులు ఏడ్జ్ మాత్రమే

రోడ్డు విస్తరణ తర్వాత బీటీ నుండి ఆరు అడుగుల వరకు రోడ్డు విస్తరించి ఉండవలసిన చోట ఒకటిన్నర రెండు అడుగులు మాత్రమే కొన్ని చోట్ల వుంది. దీనివల్ల ఒకటి రెండు భారీ వర్షాలు పడినట్లు అయితే బీటీ కొట్టుకపోయే ప్రమాదం ఉందని వాహనదారులు అంటున్నారు. దాదాపు రోడ్డు విస్తరణ మరమ్మత్తు కార్యక్రమం పూర్తి అయినందున ఇప్పటికైనా రోడ్డుకు రెండు వైపులా ఆరు అడుగుల వెడల్పు వరకు మట్టి పోయాల్సి వుంది.

### అర కిలోమీటర్‌కే ఆరు మూలమలుపులు

పాత పానాది బాట లోనే రోడ్డు విస్తరణ బొమ్మెరు దుబ్బ తండా మధ్యలో అనేక మూలమలుపులు ఉన్నాయి. అర కిలోమీటరు దూరం పరిధిలోనే ఆరు మూలమలుపులు ఉన్న పరిస్థితి నెలకొంది. అధికారులు ముందుచూపుతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నట్లయితే కొన్ని మూలమలుపులు తగ్గేవని బాటసారులు అనుకుంటున్నారు.



ఎప్పుడో పాత పానాది బాటలోనే రోడ్డు విస్తరణ చేయడం గమనార్హం.

### బావికి రక్షణ గోడ నిర్మించాలి



ఊరు పక్కన రోడ్డుపై బావులు ఉన్నందున చిన్నపిల్లలు, వృద్ధులు కానక బావిలో జారి పడే ప్రమాదం ఉంది. ఇప్పుడు రోడ్డు మరమ్మతు చేస్తున్నప్పుడే బావికి రోడ్డుకు మధ్యన రక్షణ కూడా నిర్మించాలి. రాత్రిపూట ప్రయా ణికులకు ప్రమాదంగా ఉంది. రోడ్డు విస్తరణ జరిగి రోడ్డు వెడల్పు అయినందున రోడ్డు అంచుకే బావి ఉండడంతో రాత్రిపూట వాహనదారులు ప్రమాదానికి గురై అవకాశం ఉంది. రాత్రి కాదు పగటిపూట కూడా రోడ్డు పక్కన బావి ఉన్న సంగతి గుర్తు పట్టకుండా ఉంది.


-లకావత్ రమేష్, దుబ్బతండా, రైతు

### ఊరు పక్కన గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుంది...

గ్రామం పక్కన ఉన్న వ్యవసాయ బావుల నుండి రోడ్డుకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలకు ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక నిధుల నుండైనా లేదా ఉపాధి హామీ నిధుల నుండి అయినను రోడ్డు ప్రక్కన ఉన్న బావుల నుండి రక్షణ కల్పించవలసిన బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలకు ఉంటుంది. బీటీ రోడ్డు నుండి అంచులకు ఉండవలసిన 6 ఫీట్ల పరిధిని తక్కువ ఉన్న చోట్ల సరి చేస్తాం.

-ఆర్.అశోక్, డీఈ ఆర్అండ్‌బీ

### అధికారులు శ్రద్ధ చూపాలి



రోడ్డు విస్తరణకు ముందే రోడ్డుకు ఆనుకొని ఉన్న బావులకు రక్షణ గోడ నిర్మించవలసి ఉండే . అధికారులు గోడ నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అయినను ఇట్టి పని పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. రోడ్డు ప్రక్కన బీటీ రోడ్డు నుండి ఉండవలసిన ఆరు ఫీట్ల దూరాన్ని కూడా ఖచ్చితంగా పరిగణలోకి తీసుకొని అమలు చేయాలి.

-సోమ సత్యం, సీపీఐ(ఎం) నాయకులు

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువతరం హక్కుల సాధన కోసం ఉద్యమించాలి









### సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి

**నవతెలంగాణ-జనగామ**

భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువతరం హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్‌లు అన్నారు. ఆదివారం జనగామ మండలం మరిగడి గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. 23 సంవత్సరాల వయసులోనే తన తోటి విప్లవకారులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో ఉరితాడును ముద్దాడిన విప్లవకారుడన్నారు. నేటి యువత చరిత్రను వాస్తవిక పరిస్థితులను అధ్యయనం చేయాలని, భగత్ సింగ్ త్యాగం యువతకు మార్గదర్శకం కావాలన్నారు. . ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం చైతన్యవంతులై పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పోత్కునూరి ఉపేందర్, నాయకులు రామావత్ మీట్య నాయక్, సాంబరాజు కరుణాకర్, ప్రశాంత్, లక్ష్మయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్:**

భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు మార్గదర్శకమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తొడెంగల ఐలయ్య, మంద మహేందర్, జీఎంపీఎస్ మండల కార్యదర్శి కర్ణాకర్, మంద మహేష్, టి.నరేష్, హరీష్, జీడి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

**జఫర్‌గడ్:**

మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, ఎస్‌కే.ఎగ్బాల్, నల్ల తీగల శ్రీనివాస్, నక్క యాకన్న, వేల్పుల పెద్ద రాములు, వడ్లకొండ రాజు, రాపర్తి రహిత, రాపర్తి లక్ష్మి, చీనూరు వెంకటమ్మ, ఎండీ శంషోద్దీన్, పులిగిల్ల నాగరాజు, అవధూత రాజు, చిన్న రాములు, రాపర్తి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట:**

బచ్చన్నపేట మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం ముందు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రామగల అశోక్, కర్రె రాములు, గంధ మల్ల కృష్ణయ్య, బావనపల్లి సంపూర్ణ, కర్రె మమత, కొమ్ము శిరీష, గంగరబోయిన బుచ్చమ్మ, ఎర్ర మమత, లతకుమారి కడప లక్ష్మి, కొలువురు శ్రీలత జంగిటి లక్ష్మి, హైమా, సాయిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**నవతెలంగాణ-పాలకుర్తి**

పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నామని ఎస్సై మేకల లింగారెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బమ్మెర గ్రామంలో గల వడ్డెర కాలనీలో మానుపాటి ఆగయ్య ఇంటిముందు మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఓర్సు ప్రవీణ్, వరికుప్పల శ్రీకాంత్, ఓర్సు రాజు, ఓర్సు సాగర్, గుటుపర్తి ఐలయ్యలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా ఆడుతున్న పేకాట స్థావరంపై పోలీసు సిబ్బందితో దాడి చేసి రూ.3200 నగదుతో పాటు నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, రమేష్, సురేష్, మారయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

## ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా మాధవి ఎన్నిక



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మరిపెడ మండలానికి చెందిన మారిపెల్లి మాధవీని మరోసారి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. మరిపెడ మండలం వీవోఏగా పనిచేస్తున్న ఆ మెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె ఎన్నిక పట్ల మరిపెడ మండల వీవోఏల కమిటీ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మరిపెడలో సంబరాలు జరుపుకున్నారు.

## అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్: డీఈ మధుసూదన్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖాధికారులు చర్యలు చేపట్టారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు డీఈ మధుసూదన్ తెలిపారు. వేసవి ప్రణాళికలో భాగంగా ఆదివారం మండలం లోని పత్తేపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాటలో కార్యక్రమంగా డీఈ మాట్లాడుతూ రైతులు అక్రమంగా కనెక్షన్లు తీసుకోకూడదని అదేవిధంగా విద్యుత్ సమస్యను ఎప్పటి కప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ వినియోగాన్ని కంట్రోల్ చేసే విధంగా కెపాసిటర్లను వాడాలని తద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు మోటార్లకు ఎలాంటి ప్రమాదం ఉండదని సూచించారు త్వరలో పోలేపల్లిలో నిర్మించే సబ్ స్టేషన్ వినియోగంలోకి వస్తే గ్రామంలో ఎలాంటి సమస్య ఉండదని అందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు.

# గ్రామైక్య సంఘాలకు ఎన్నికలు

- మహిళ గ్రామైక్య సంఘాలకు సారధుల మార్పు
- ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి శిక్షణ పూర్తి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

గ్రామైక్య సంఘాలలో స్వయం సహాయక సంఘాలలో కొత్త సారధులను నియమించేందుకు ఎన్నికలు మొదలయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలోని 60081 గ్రామైక్య సంఘాలలో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. వీటితోపాటు 15వేల 243 స్వయం సహాయక సంఘాలలో సారధుల మార్పిడి జరుగుతుంది. గ్రామైక్య సంఘాల ఆర్థిక అభివృద్ధి సాధించడంలో కీలక పాత్ర పోషించే అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శి, కోశాధికారి ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొదట సంఘ సభ్యుల నుంచి ఒక స్వయం సహాయక సంఘం నుండి ఒక ప్రతినిధిని ఎంపిక చేసి ఆసారధిని గ్రామైక్య సంఘానికి పంపించడం జరుగుతుంది. గ్రామైక్య సంఘంలోని సంఘాలన్ని సంఘాల నుండి వచ్చిన ప్రతినిధులు గ్రామైక్య సంఘంలో అధ్యక్ష కార్యదర్శి ఉపాధ్యక్షులను ఎన్నుకొని ఆగ్రామైక్య సంఘం నుండి జిల్లా సమైక్యకు ఒక ప్రతినిధి అధ్యక్ష, ఉపాధ్యక్షులను మండల సమైక్యలో ఎంపిక చేసుకొని జిల్లా సమైక్య అధ్యక్ష కార్యదర్శుల ఎన్నుకునే ప్రక్రియ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు చేపట్టనున్నారు. ఎన్నికల నిర్వహణకు మండల ఏపీఎం, సీసీలు ఇతర సిబ్బంది జిల్లా స్థాయిలలో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారంతా గ్రామస్థాయిలో గ్రామైక్య సంఘాలకు కొత్త సారధులను ఎంపికపై గ్రామైక్య సంఘాల సభ్యుల పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నారు. ఈనెలాఖరులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసేలా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సర్ఫ్ కార్యచరణ రూపొందిస్తుంది. మహబూబాబాద్ జిల్లాలో 15,423 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఇందులో 681 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. సుమారుగా ఒక్కొక్క స్వయం సహాయక సంఘానికి పదిమంది నుండి 15 మంది మించకుండా జిల్లాలో 15 వేల 1,54,230 మంది మహిళల సభ్యులు ఉన్నారు. జిల్లాలో అత్యధికంగా కేసముద్రం మండలంలోని 1627 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఒక గ్రామంలోని స్వయం సహాయక సంఘాలు కొన్ని కలిసి గ్రామైక్య సంఘాలుగా ఏర్పాటు చేస్తారు. గ్రామైక్య సంఘాలు కలిసి మండల సమాఖ్య ఏర్పాటు చేస్తారు. మండల సమైక్యలు కలిసి జిల్లా సమైక్యను ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రభుత్వం నూతనంగా మహిళ ఆర్థిక స్వాలంభన కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరుణంలో కొత్తగా ఏర్పాటైన చట్టం ప్రకారం విధులు, ఉపవిధులు 1995 చట్టం ప్రకారం కమిటీలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.



ఈనెలాఖరులోగా సంఘాలలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల నిబంధనలు నిర్వహణ ప్రక్రియపైనే అవగాహన కల్పిస్తూ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఐకేపీ, ఏపీఎం, సీసీలు మండల స్థాయిలో వివోఏలకి గ్రామైక్య సంఘాల ప్రతినిధులకి శిక్షణ పూర్తి చేశారు. ఒక స్వయం సహాయక సంఘం సభ్యురాలు జిల్లా కమిటీకి వెళ్లే అవకాశం నూతన విధులు, ఉపవిధులు మ్యాక్స్‌చట్టం ప్రకారం గ్రామంలో స్వయం సహాయక సంఘాలలో సాధారణ సభ్యురాలు కూడా గ్రామైక్య మండల సమైక్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు అయ్యే అవకాశం ఉంది. గతంలో స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు నుంచి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు నుంచే గ్రామ సంఘం అధ్యక్షులు రావాలి. వారి ద్వారానే ఎన్నుకునే అవకాశం ఉండేది. గ్రామైక్య సంఘం అధ్యక్షులలో నుండి మండల సమైక్య అధ్యక్షులుగా ఎన్నుకునే అవకాశం ఉండేది. ఈమండల కమిటీలు అధ్యక్షులతో జిల్లా సమైక్యలు అధ్యక్షులు నియామకం జరిగేది కాని నూతన విధులు, ఉపవిధులు 1995 మ్యాథ్స్ చట్టం ప్రకారం రెండు మూడు స్వయం సహాయక సంఘాలతో ఒక నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తారు. ఈసంఘాల సభ్యుల్లో నుంచి 12 నుంచి 15 మందితో రిజర్వ్ జనరల్ బాడీ ఆర్‌జీబీకి సభ్యులను ఎన్నుకుంటారు. ఈసభ్యులలో నుండి కార్యనిర్వాహక కమిటీ ఈసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులను ఎన్నుకుంటారు. ఈసీ సభ్యులలో నుంచి ఆఫీస్ బేరర్ ఓబీలుగా అనగా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, పీఎస్‌టీలను నియమిస్తారు అనే విధానాన్ని మండల జిల్లా సమైక్యలో ఎన్నికల్లో అనుసరిస్తారు. సంఘంలో ఐదుగురు మండల జిల్లా సమైక్యలో ముగ్గురు చొప్పున పీఎస్‌టీలను ఏర్పాటు చేస్తారు. గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శి కోశాధికారుల పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉండగా మండల జిల్లా సమైక్య కమిటీల కమిటీలకు మూడు సంవత్సరాల కాలం ఉంటుంది.

**మహిళా సారధులకు డ్రా పద్ధతిలో ఎన్నికలు**

నూతన మ్యాక్స్ చట్టం ప్రకారం సహకార ఎన్నికల నిబంధనలో ఈసీ సభ్యులను డ్రా పద్ధతిన ఏడాది నుంచి ఐదేళ్ల వరకు పదవీ కాలం నిర్ణయిస్తారు. డ్రాలో ఎన్ని సంవత్సరాల పదవీ కాలం వస్తే అక్కడి వరకే వారు ఈసీ సభ్యులుగా ఉంటారు. అయితే ఈసీ పదవీకాలం ముగియగానే వారు అప్పటికే మండల, జిల్లా సమైక్యలలో పీఎస్‌టీలుగా అయినప్పటికీ తమ పదవీ వదులుకోవాల్సిందే

| మండలంపేరు | ఎస్‌హెచ్‌జీల సంఖ్య |
|---|---|
| 1) బయ్యారం | - 176 |
| 2) చిన్న గూడూరు | - 520 |
| 3)దంతాలపల్లి | - 759 |
| 4) డోర్నకల్ | - 934 |
| 5) గంగారం | - 250 |
| 6) గార్ల | - 901 |
| 7)గూడూరు | - 1493 |
| 8) కేసముద్రం | - 1627 |
| 9)కొత్తగూడ | - 659 |
| 10) కురవి | - 1514 |
| 11)మహబూబాబాద్ | - 945 |
| 12) మరిపెడ | - 1161 |
| 13)నరసింహులపేట | - 555 |
| 14)నెల్లికుదురు | - 1155 |
| 15)పెద్ద వంగర | - 679 |
| 16)తొర్రూర్ | - 1095 |
| మొత్తం | - 15423 |

| జిల్లాలోని గ్రామైక్య సంఘాల వివరాలు | |
|---|---|
| 1)బయ్యారం | - 75 |
| 2) చిన్న గూడూరు | - 12 |
| 3)దంతాలపల్లి | - 30 |
| 4) డోర్నకల్ | - 39 |
| 5) గంగారం | - 19 |
| 6) గార్ల | - 46 |
| 7)గూడూరు | - 68 |
| 8) కేసముద్రం | - 53 |
| 9)కొత్తగూడ | - 39 |
| 10) కొరవి | - 72 |
| 11)మహబూబాబాద్ | - 39 |
| 12) మరిపెడ | - 47 |
| 13)నరసింహులపేట | - 26 |
| 14)నెల్లికుదురు | - 44 |
| 15)పెద్ద వంగర | - 28 |
| 16)తొర్రూర్ | - 44 |
| మొత్తం | - 681 |

ఉదాహరణకు ఒక గ్రామైక్య సంఘం ఈసీ సభ్యురాలు మండల జిల్లా సమైక్యాల కమిటీల వరకు వెళ్లినప్పటికీ ఆమె ఈసీ సభ్యత్వం డ్రాలో ఏడాది పదవీకాలం వస్తే అన్ని స్థాయిలలో పదవులు వదులుకోవాల్సిందే. నూతన మ్యాక్స్ చట్టంలో సాధారణ సభ్యురాలు జిల్లా కమిటీకి వెళ్లే అనుకూల అంశంతో పాటు డ్రా ద్వారా అన్ని పదవులు కోల్పోయే ప్రతికూల నిబంధనలతో వైకుంఠపాళి ఆటలాగా ఉన్నట్లు పలువురు వాఖ్యానిస్తున్నారు. నూతన చట్టం ప్రకారం జిల్లాలోని అన్ని స్వయం సహాయక సంఘాల ఎన్నికలు నిర్వహించి వివిధ స్థాయిలో కొత్త కమిటీలను సారధులను కొలువుతీరనున్నారు.



## రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో మతతత్వ రాజకీయాలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న బిజెపిని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాని మంత్రి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. జై భీమ్, జై బాబు ,జై సమీదన్ కార్యక్రమ అతిధులు డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరగని దయాకర్ తో రెండు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ మాట్లాడారు. దేశంలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశ్యంతో మతతత్వ పరిపాలన చేస్తున్న బిజెపి దుష్ట పాలనను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి మండలస్థాయి, గ్రామ స్థాయిలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను పాదయాత్ర ద్వారా కార్యాచరణ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీని భారతదేశానికి ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి, మహబూబాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారనున్న మానుకోట రూపురేఖలు

- రూ.అభివృద్ధికై 500కోట్లకు పైగా ప్రతిపాదనలు
- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ నేత
- ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సన్మానం..

నవతెలంగాణ-మహబూబాబాద్



రానున్న రోజుల్లో మానుకోట రూపురేఖలు మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు అన్నారు. అసెంబ్లీలో మహబూబాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఏకరువు పెట్టి అభివృద్ధి కోసం రూ.500 కోట్లకు పైగా ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మహబూబాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మురళీ నాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు రోజురోజుకు విస్తరిస్తున్న మానుకోటకు ఓఆర్ఆర్ నిర్మాణం కోసం రూ.130కోట్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.280కోట్ల నిధుల ప్రతిపాదనలు పంపారని ఆనందం వ్యక్తంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బంజెర వెంకట్ రెడ్డి, అజయ్, బోయిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన శివంశిక

- రెండు తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం
- ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు పట్టణానికి చెందిన సతీష్-భవానిల కుమార్తె శివంవంశిక ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని గుర్తించి, శివంశికను అభినందించేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆమెను ప్రత్యేకంగా హైదరాబాదలోని తన నివాసానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. చిన్నారి ప్రతిభను మెచ్చుకొని, ఎమ్మెల్యే ఆమె భవిష్యత్తు విజయాలకు తన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలోని చిన్నారులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చూపిస్తూ గొప్ప విజయాలను సాధిస్తున్నారన్నారు. శివంశిక వంటి చిన్నారులు మనకెంతో గర్వకారణం, ఆమె సాధన, కృషి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇటువంటి యువ ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉందని, ఆమెకు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు నా సంపూర్ణ మద్దతును అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో శివవంశిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చెస్ కోచ్, అభిమానులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోండి

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని యువతరం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై కె.తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కుటుంబంలోని పెద్దలు ఈ మ్యాచ్‌లుప్రారంభమయ్యాకమీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని, ఎవరైనా క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్‌ల కు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.




## అంధకారంలో దళిత కాలనీ..!

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడు గ్రామంలో దళిత కాలనీ సుమారు 12 గంటల పాటు కరెంటు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం శనివారం 3 గంటలకు పోయిన కరెంటు తెల్లారి మధ్యాహ్నం దాకా రాలేదు. ఊరు మొత్తం లో కరెంటు ఉంది కానీ దళిత కాలనీకి వచ్చే ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో కరెంటు సరఫరా కాలేదు. గ్రామస్తులు విద్యుత్ అధికారులకు తెలిపిన వారు అందుబాటులో రాకుండా ఓ ప్రైవేటు వ్యక్తితో సమాచారం తెలుసుకొని ఇప్పుడు ఏమి చేయలేమని చేతులెత్తేశారు. ఇదే పరిస్థితి దొరలకు, దాతలు ఉంటున్న వాడకు కరెంటు రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో గతంలో అనేకసార్ల చూశాము. రాజకీయ నాయకుల పైరవీలతో అప్పటికప్పుడే కరెంటు సరఫరా చేయించుకుంటారు. కాని దళితులలో అంత చైతన్యం లేక కరెంటు వస్తుందని ఆశతో తెల్లవారు దాకా ఎదురు చూసి నిద్ర పోకుండా ఎదురుచూశామన్నారు. ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుపెట్టి నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని ఒక్క క్షణం కూడా కరెంటు పోయే ప్రసక్తే లేదని చెబుతున్నప్పటికీ ఆచరణలో సామాన్య ప్రజలకు ఆశించినంత స్థాయిలో దాని ఫలితాలు దళితులకు అందటం లేదని, కాలనీకి చెందిన పలువురు యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య తలెత్తకుండా తక్షణమే పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ఆయిల్ వేడి ఉండటంతో రిపేరు చేయలేకపోయాం..**

-ఎల్లంపేట ఏఈ అజయ్

వెంకంపాడులో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన మాట వాస్తవమేనని స్కూలు దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటర్ లింక్ కట్ అయిందని ఎల్లంపేట ఏఇ అజయ్ తెలిపారు. ఆదివారం ఆయన "నవతెలంగాణ"తో మాట్లాడుతూ స్థానికులు వైర్లను కదిలించడంతో ఇంటర్ లింకు షార్ట్ సర్క్యూట్‌తో తెగిపోయిందన్నారు. దాన్ని రిపేరు చేయాలంటే ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ఆయిల్ వేడి చల్లారాలని దాని యొక్క సమయం సుమారు 7 గంటలు పడుతుందన్నారు. మన పరిధిలో లైన్‌మెన్, జేఎల్‌ఎంల కొరత ఉందన్నారు. అందుకే రాత్రి విద్యుత్‌ను సరఫరా చేయలేక పోయినట్లు వివరించారు. తెల్లారి ఆదివారం మా సిబ్బంది అక్కడ చేరుకొని రిపేరు చేసి దళిత కాలనీకి విద్యుత్ సరఫరా అందించినట్లు ఏఈ వివరణ ఇచ్చారు.

## ప్రభుత్వం రూ.70 కోట్లు చేస్తున్న ఇఫ్తార్ ధావత్‌లను విరమించుకోవాలి

**ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అహ్మద్ ఖాన్**

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ ఏడాది రంజాన్ మాసంలో రూ.70 కోట్ల ఖర్చుతో ప్రభుత్వం ఇచ్చే" ఇఫ్తార్ ధావత్‌లను ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని ఏ ముస్లిం కూడా ఇస్తారు ధావత్ కావాలని అడగలేదన్నారు. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వానికి ఈ రూ.70కోట్ల ఖర్చు అవసరం లేదన్నారు. అనవసరమైన ఖర్చుతో మా ముస్లింలకుధావత్ వద్దంటూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని ముస్లిం సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నా, ప్రతిఘటిస్తున్నా ప్రభుత్వం వినకుండా, ఈ70 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా మా పాలన ఉంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం "ఇఫ్తార్ దావత్ ల పేరిట వృధా ఖర్చు చేసినట్లుఈ ప్రభుత్వం కూడా ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సిన" అవసరం లేదన్నారు. ఈ రూ.70 కోట్లతో ఒక్కొక్కపేద ముస్లింయువతకు రూ.లక్ష చొప్పున స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిన 7,000 మంది జీవితాలు బాగుపడతాయన్నారు. ఇఫ్తార్ పార్టీలతో ముస్లింలకు ఒరిగేది ఏమీలేదన్నారు. ప్రభుత్వం అనవసరమైన ఖర్చు తగ్గించుకుంటే బాగుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి "ఇఫ్తార్ ధావత్‌కు కేటాయించిన ధనాన్ని ఇతర కార్యక్రమాలకు, లేదా ముస్లిం నిరుద్యోగయువతకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 'ఆటోవాలా' బతుకు భారం..!




- ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్

వారందరూ రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాలలో పుట్టిన వారే. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక మధ్యలోనే చదువుకు స్వస్తి పలికి బతుకు బండిని ముందుకు లాగేందుకు ఆటో డ్రైవర్లుగా మారారు. ఇటీవల కాలంలో ఆటోలు పెరగడం, ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఏడాదికిపైగా ప్రయాణికులు లేక వారి కష్టాలు అధికమవుతున్నాయి. గతంలో రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపా దించేవారు. ప్రస్తుతం పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు, ఉచిత బస్సుల కారణంగా రోజుకు రూ.300 కూడా రాని పరిస్థితి ఏర్పడింది. తొర్రూర్ కేంద్రంగా చుట్టూ 30 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో ఐదు నుంచి 15 వరకు ఆటోలు ఉన్నాయి. ఒక్క తొర్రూర్ పట్టణంలోనే 180 వరకు ఆటోలు ఉన్నాయి. దీనికితోడు డీజిల్ ధరలు పెరగడంతో ఆటో డ్రైవర్లకు రోజువారి కూలీ కూడా రావడం లేదు. ఆటోకు సంబంధించిన ఇన్సూరెన్స్, సీబుక్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, లైసెన్స్ రెన్యూవల్, పన్ను తదితర పత్రాల్లో ఏ ఒక్కటి లేకున్నా రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తారు. ఒకవేళ వారు కేసు రాస్తే రూ.పదివేల నుంచి రూ.20వేల మధ్య ఖర్చు వస్తుంది. ఆటోలు వెళుతున్న క్రమంలో ఏదైనా జరగకూడని ప్రమాదం సంభవిస్తే ఆటో డ్రైవర్ నెత్తిన లక్షల రూపాయల్లో భారం పడుతుంది.

**ఆటోలకు కిస్తీ కట్టలేకపోతున్నాం**



ఉచిత బస్సు సౌకర్యం వలన ప్రయాణికులు ఎక్కువ శాతం బస్సుల్లోనే వెళుతున్నారు. ఆశించిన మేర గిరాకీ లేకపోవడం వలన ఒక్కో నెల ఆటోలకు కిస్తీలు కట్టలేని పరిస్థితి దాపురించింది. మా బతుకులు బాగుపడాలంటే ఆటో డ్రైవర్లకు బ్యాంకులు ప్రత్యేక రుణాలు మంజూరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-గూడెల్లి దయాకర్, ఆటో డ్రైవర్

**ఉచిత బస్సుతో ప్రయాణికులు తగ్గారు**



మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల కష్టాలు అధికమయ్యాయి. గత పది సంవత్సరాలుగా ఆటో నడుపుతున్నాను. గతంలో రోజుకు ఖర్చులు పోను రూ.500 నుంచి రూ.1000 మిగిలేవి. ప్రస్తుత పరిస్థితి దయనీయంగా మారింది. మహిళలు ఆటోలు ఎక్కడం లేదు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి.

-జి.రాజు, ఆటో డ్రైవర్

**ప్రభుత్వం ఆదుకోవాలి..**



గత 14 సంవత్సరాలుగా ఆటోను అద్దెకు తీసుకువచ్చి నడి పిస్తున్నాను. రోజుకు రూ.300 ఓనర్‌కు చెల్లించాలి. రోజంతా కష్టపడ్డా రూ.300 గిట్టడం లేదు. ఇక కుటుంబాలను ఎలా పోషించాలో అర్థం కాని పరిస్థితి. రోజుకు రూ.700 సంపాదిస్తే కాని రూ.300 కిస్తీ పోను రూ.400 మిగులుతాయి. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి.

-కుంటకొమ్ము నాగరాజు, ఆటో డ్రైవర్




## ఏవీఎస్ పోరాట స్ఫూర్తితో సీపీఎస్ అంతమయ్యేవరకు పోరాడాలి: టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి పోరాటస్ఫూర్తితో సీపీఎస్ అంతమయ్యే వరకు పోరాడాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ,షేక్ యాకూబ్‌లు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సభను ఆదివారం స్థానిక గర్ల్స్ హై స్కూల్‌లో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏవీఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. మురళీకృష్ణ, షేక్ యాకూబ్ లు మాట్లాడుతూ ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి పీఆర్‌సీ కమిటీ నివేదిక తెప్పించుకుని ముప్పై శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు డి.హుస్సేన్, పి.మంజుల, బి.హరి నాయక్, జి.సంజీవ, మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు ఎం.కుమార్, కె.రాజశేఖర్, ఎ రమ్య, జె.వీరస్వామి, పి.వరప్రసాద్, జె.ప్రసాద్, ఆర్.సురేష్, టి.వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ చట్టారీత్యా నేరం

- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోవాలని బెట్టింగ్స్ చేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెట్టింగ్‌లో కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ పెట్టడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు బెట్టింగ్‌లకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలలన్నారు.

## భగత్ సింగ్ రాజగురు సుఖదేవులకు సీపీఐ(ఎం) నివాళి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లో, భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల 94 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ యవ్వనంలోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహోన్నత త్యాగమూర్తులు భగత్ సింగ్, రాజగురు సుఖదేవులని వారి ఆశయ సిద్ధికై కంకణ బద్ధులమై సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. . యువతీయువకులు భగత్‌సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో చాగంటి కిషన్, జల్లే జయరాజు, కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర, యాకాంబ్రం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ**

సీఎం సహాయనిధి నుండి వచ్చిన నిధులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు 9మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3లక్షల17వేల విలువైన చెక్కులు అందజేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుస వడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్, వావిలాల నరసింగరావు, వంగపండ్ల రవి చేల వినయ్, మడుగురి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ పరామర్శ

**నవతెలంగాణ -తాడ్వాయి**

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి, రోమన్ మాతృమూర్తి రాజ్యలక్ష్మి మృతిచెందగా ఆదివారం ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి మర్రి నరేష్, మాజీ ఎంపిటిసి మేడిశెట్టి జయమ్మ ఆనందం, నాయకులు మద్దూరి రాజు, మేడిశెట్టి పుల్లయ్య, పల్నాటి సత్యం, తోట సత్యం, మాజీ సర్పంచులు నర్సింహ స్వామి, ముజఫర్, ముత్తినేని లక్ష్మయ్య, ఓర్సు రామారావు, శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

**నవతెలంగాణ-చిట్యాల**

మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన సూర కుమార స్వామి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని 1997-1998 బ్యాచ్ మిత్రులు పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మిత్రుడికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తనతో పాటు చదువుకున్న మిత్రులు బుర్ర శ్రీధర్, పువ్వాటి హరికృష్ణ, కంకణాల శ్రీనివాస్, గాజు దేవేందర్ మామిడాల రాజేందర్, మండల కిషన్, నేపాలి వేణు సింగ్, కనుకుంట్ల రఘు భద్రయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

**నవతెలంగాణ-తాడ్వాయి**

నాణ్యతలేని మొక్కజొన్న విత్తనాలు వేసి, పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. ఆదివారం సీజెంటా నకిలీ మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన కాటాపూర్ రైతుల జొన్న చేనులను మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ఏజెన్సీ అమాయక రైతులను ఆసరాగా చేసుకుని వివిధ మొక్కజొన్న కంపెనీలు నాసిరకమైన విత్తనాలు ఇచ్చి రైతులను నట్టేట ముంచాయని ఆవేదన చెందారు. అధిక దిగుబడి ఆశ చూపి నాణ్యతలేని మొక్కజొన్న విత్తనాలను అంటగట్టి రైతులను మోసం చేసిన సిజంట సీడ్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక మంత్రి సీతక్క చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షులు కృష్ణాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి, జిల్లా కార్యదర్శి మేడిశెట్టి ఓంప్రా, నాయకులు చిన్ననాగేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ కార్యదర్శి ఇరుగుపైడి**

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మొద్దులగూడెం గ్రామంలో ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ కార్యదర్శి ఇరుగుపైడి కోరారు. ఆదివారం గ్రామంలో ఎండిపోతున్న పంటలను రైతులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి బోర్ వేసే అవకాశం కల్పించాలన్నారు. మంత్రి సీతక్క చొరవ తీసుకొని ఫారెస్ట్ అధికారులతో చర్చలు జరిపి పంటలు ఎండి పోకుండా కాపాడాలన్నారు. ఫారెస్ట్ ఆఫీసర్ల అరాచకాలకు అడ్డుకట్టు వేయాలన్నారు. ఎంఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాట్లాడుతూ రాంపూర్ 41 సర్వే నెంబర్ రైతులకు అండగా నిలుస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్ మాట్లాడుతూ రైతులను నష్టపరిస్తే ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ 41 సర్వే నెంబర్ రైతులు ఠైతులుగజ్జి లేందర్ రుద్రారపు, సాయిబాబా, జిల్లెల్ల మల్లయ్య, రుద్రారం, పైడి బుర్రి వీరయ్య, ఎనుగందుల మొగిలి, కొమురయ్య, జిల్లాల సాంబరాజు, కుంట కొమురయ్య, మస్క రమేష్, సారయ్య పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి విరాళం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన హనుమాన్ దేవాలయానికి గ్రామ కార్యదర్శి ప్రసాద్ రూ.5000, రాపెల్లి కోట గ్రామానికి చెందిన సందీప్ ఫెర్టిలైజర్ షాప్ యజమాని పంచక సందీప్ యాదవ్ రూ.10వేలు మొత్తం రూ.15వేలు విరాళంగా ఇచ్చారు. గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు వినతి మేరకు స్పందించిన వీరిద్దరు విరాళం ప్రకటించినందుకు గుడి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి గుడి నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బాధితులకు ఆర్థికసాయం

**నవతెలంగాణ-మహదేవపూర్**

కాటారం మండలంలోని రేగులగూడెం(దేవరంపల్లి) గ్రామ నేతకని వాడకి చెందిన జిముడ దుర్గమ్మ ఇల్లు ఆదివారం ప్రమాదవశాత్తు అగ్నికి గురైంది. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత సహాయకులు కె ప్రవీణ్ ఆదివారం బాధితులను పరామర్శించి నిత్యావసరాలు అందజేసి ఆర్థికసాయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి, ట్రాన్స్‌కో, ఫైర్, అధికారులతో మాట్లాడారు. వారితో పాటు కాంగ్రెస్ నాయ కులు ఐయిలినేని నవీన్ రావ్, ఒన్న వంశవర్ధన్, గంధం బాలరాజు గంధం భీమయ్య, నూకల సారయ్య పాగే సురేష్, పాగే సమ్మయ్య, కుమ్మరి నగేష్, జాడి రామయ్య పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి మిత్రుల చేయూత

**నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)**

కాటారం మండల కేంద్రానికి చెందిన పాడి రాజబాబుపై ఇటీవల కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. బాధితుని వైద్య ఖర్చుల కోసం చిన్ననాటి పదో తరగతి మిత్రులు ఆదివారం ఆర్థిక సాయం చేసి చేయూతనిచ్చారు. బాధితునికి రూ.7వేలు నగదు,50 కిలోల సన్న బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాజశేఖర్, జూకంటి రాజు, పుష్పలత, శ్రీదేవి, లక్ష్మీ, సంతోష్, రాజయ్య, మహేష్, మానేం రాజబాబు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపనలు చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి**

**నవతెలంగాణ- ములుగు**



అసెంబ్లీలో మంత్రి సీతక్క గురించి తప్పుడు కూతలు కూసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన నివాసాన్ని మంత్రి స్వంత నివా సంగా వర్ణిస్తూ, సీతక్కపై తప్పుడు కూతలు కూసే ముందు గత చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఇప్పటి వరకూ నియోజకవర్గ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లకుండా ప్రజాస్వామ్య విలువలు పట్టించకుండా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన వ్యక్తి కౌషిక్ రెడ్డి అని ధ్వజం ఎత్తారు. మహిళలంటే గౌరవం లేని మూర్ఖుడు కౌషిక్ రెడ్డి అన్నారు. నాడు మహిళ గవర్నర్ గా ఉన్న సౌందరజన్ పట్ల అసభ్యంగా మాట్లాడిన మూర్ఖుడన్నారు. మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తికి రాజకీయాల్లో, అసెంబ్లీలో ఉండే హక్కు లేదని విమర్శిం చారు. పైసల అహంకారంతో కౌషిక్ రెడ్డి గెలిస్తే, ప్రజా బలంతో సీతక్క గెలి చారాని అన్నారు. కౌషిక్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకోని వెంటనే క్షమా పణలు చెప్పకుంటే రాబోయే రోజుల్లో మహిళలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-చిట్యాల**



జీవితం మీద విరక్తి చెంది మనస్థాపానికి గురై ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లక్ష్మి పురం తండాలో జరిగింది. ఆదివారం ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని లక్ష్మీపూర్‌తండా గ్రామానికి చెందిన భూక్య నరసింహ(55) 30 సంవత్సరాల క్రితం వివాహం కాగా ఇప్పటివరకు పిల్లలు లేరు. తీవ్ర మనస్తాపం చెందగా కొంతకాలంగా అనారోగ్యం పాలై బాధపడుతున్నాడు. ఈక్రమంలో తీవ్ర మనస్థాపం చెంది ఆయన ఇంటి ముందు ఉన్న వేప చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య భూక్యా విమల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

# గ్రామీణ రోడ్లకు మహర్ధశ !

**బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం**

**నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత బీటీ, సీసీ రోడ్లకు మహర్ధశ లభించనుంది.మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. ఎంఆర్ఆర్ బీటీ రెన్యువల్ కింద.రూ.308 లక్షలు, సీఆర్ఆర్ (ఎస్సీ కంపోనెంట్) ద్వారా రూ.72లక్షలు నిధులు మంజూరయ్యాయి. మండలంలోని ఆయా గ్రామాలను అనుసంధానం చేస్తున్న బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ.308 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో భాగంగా మండలంలోని కొయ్యూరు నుంచి కుంభంపల్లి, వల్లెకుంట మీదుగా అంతర్గత బీటీ రోడ్డు మరమ్మతులకు రూ.141 లక్షలు కేటాయించారు. అలాగే జెడ్పీ రోడ్డు నాచారం నుంచి తాడ్వాయి వరకు రూ.65 లక్షలు, చిన్నతూండ్ల నుంచి పెద్దతూండ్ల వరకు రూ.102 లక్షలను కేటాయించారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఎస్సీ కంపోనెంట్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.72 లక్షలు మంజూరయ్యాయి. అడువాలపల్లి, అన్సాన్‌పల్లి, చిన్నతూండ్ల, ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూరు, మల్లంపల్లి, మల్లారానికి ఒక్కో గ్రామానికి రూ.ఐదు లక్షల చొప్పున కేటాయించారు. అలాగే నాచారం, పెద్దతూండ్ల, పెద్దతూండ్ల (గాదంపల్లి), వల్లెంకుంట గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.4లక్షల నిధులు కేటాయించారు. అలాగే రుద్రారం, తాడిచర్ల గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.8 లక్షలు కేటాయిచారు. గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వానికి, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అట్టహాసంగా శంకుస్థాపనలు... ప్రజల హర్షం

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అట్టహాసంగా శంకుస్థాపనలు చేశారు. లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు మైలారం ఎస్సీ కాలనీలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.300 లక్షలతో పీడబ్ల్యుడి రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీనగర్‌లో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కర్కపల్లిలో రూ.5లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.లక్ష్మారెడ్డిపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం లో రూ.40.50 లక్షలతో ఎస్సీ కాలనీ మరో రూ.19.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుద్దారం లో రూ.72 లక్షలతో సైడ్ డ్రైనేజీ, రూ.200 లక్షలతో బుద్దారం నుండి పొట్టిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీతారాంపూర్ లో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అప్పయ్యపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగరంపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ధర్మారావుపేట లో రూ.5 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పరుశురాంపల్లిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లిలో రూ.5లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.జంగుపల్లి లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ మరియు ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రవినగర్‌లో రూ.5లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్వరాజుపల్లి లో రూ.10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెల్పూరులో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**నవతెలంగాణ-భూపాలపల్లి**



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ముస్లింలు సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. హిందూముస్లింలు స్నేహభావంతో మెలగాలని, సోదర భావాన్ని పెంపొందించే విధంగా రంజాన్ నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. మసీదులకు కబరిస్థాన్ల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. అనంతరం ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ నాయకులు పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, బుర్ర కొమురయ్య దాట్ల శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, చల్లూరి మధు సాంబమూర్తి, మాజీ కౌన్సిలర్లు ముంజల రవీందర్, జిల్లా అధికారులు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ, తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

**నవతెలంగాణ-భూపాలపల్లి**



భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సయ్యద్ భగత్ సింగ్ 94వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి వెలిశెట్టి రాజయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో బందు సాయిలు మాట్లాడుతూ... భారతీయుల హృదయాలను ఉత్తేజ పరచిన విప్లవకారుడు భగత్ సింగ్ అన్నారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసిందన్నారు. నిరంతర అధ్యయన శీలురైన ఆ విప్లవకారుల భావాలు, వారి స్వీయ రచనలు, జైలు డైరీలు, సందేశాలు, వారి సమకాలీకులు వారి గురించి రాసిన స్మృతులు చదివితే మాత్రం సామ్రాజ్యవాద వలస పాలన అంతం కావడంతోనే వారి లక్ష్యం పూర్తికాలేదని విదితం చేస్తున్నాయన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో గడప శేఖర్, రవికుమార్, రాజయ్య, సరిత, గీత, శారద, ప్రభాకర్, నిర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ కమలాకర్

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై యాప్స్ ద్వారా ఎవరైనా బెట్టింగ్‌లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ హెచ్చరించారు. ఆదివారం మీడియాతో కమలాకర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని అన్నారు. లేదంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్‌లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని ఎస్సై తెలిపారు.

# జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీలు

**జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**

**నవతెలంగాణ - ములుగు**

ములుగు జిల్లా ఎటూర్‌నాగారం ఐటీడీఏలో ఈనెల 25 న జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీలను భారత ప్రభుత్వం యూత్ అండ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించనున్నారని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆదివారం తెలిపారు. పోటీలు జరిగే విభాగాలు వివరించారు.పద్య రచన, యువ రచయిత పోటీ, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కాంపిటీషన్, ప్రకటనా పోటీలు, ఫోక్ డాన్స్ సింగిల్ , ఫోక్ డాన్స్ గ్రూప్, సైన్స్ మేళా సింగిల్. సైన్స్ మేళా గ్రూప్ విభాగాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు 9908069469లో సంప్రదించాలని కోరారు.



## కార్మికుల ఆరోగ్య రక్షణ కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

**ఏఐటీయూసీ నాయకులు**

**రామ్‌చందర్, సుధాకర్ రెడ్డి, సతీష్**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

కార్మికుల సంక్షేమంతో పాటు వారి ఆరోగ్య రక్షణ ఏఐటీయూసీ ధ్యేయంగా పనిచేస్తూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాత రాజు సతీష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలోకార్మికుల ఆరోగ్యమే ధ్యేయంగా మెడి కవర్ హాస్పిటల్ వారిచే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హార్ట్, కిడ్నీ,ఈసీజీ,టు డి ఏకో, బీపీ షుగర్ ఖరీదైన టెస్టులు నిర్వహించారు. డాక్టర్ షఫీ పాశగిరి కార్డియాలజిస్ట్, డాక్టర్ శ్రవణ్‌కుమార్ జోగు నెఫ్రాలజిస్ట్ లు అన్నిపరిక్షలు నిర్వహించి అవసరమైన మందులు రాశారు. సుమారు 500 మంది కి మెడికవర్ హాస్పిటల్ వైద్యబృందం అందరికీ ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు వారి ఆరోగ్యమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్ వారిచే ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, మెడి కవర్ టు డి ఎకో ప్రకాష్, పి ఆర్ ఓ రాజు, జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ - ములుగు**

ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం 26వ వార్షిక సర్వసభ సమావేశం లక్ష్మవరంలో అధ్యక్షుడు సామల మోహన్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్ చంద్రమౌళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్‌రావు కార్యదర్శిగా ఎస్ చంద్రమౌళి, కోశాధికారిగా ఆడెపు రాజు, ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్, సబ్బాని రవీందర్ సహకోశాధికారిగా కొండ యుగంధర్ డైరెక్టర్గా ఈర్ప వడ్ల రాజమౌళి, అంకం సాంబయ్య,ఇంజపూరి వెంకట్, మామిడాల కోటయ్య,బంక మార్కండేయ, గౌరవ సలహాదారులుగా కొండి సదానందం, చేరాల రాజలింగం,గుర్రపు శ్రీధర్, ఇంజపురి నరసింహారావు, ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు, ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా కందగట్ల సారయ్య, ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే మార్త రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామల మోహన్ రావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.



## ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలి

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం**

**రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు**

**నవతెలంగాణ - ములుగు (వెంకటాపూర్)**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివలింగాలను పరిశీలించారు. అనంతరం నాంచారమ్మ దేవాలయంలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 800 సంవత్సరాల క్రితం నాంచారమ్మ పంచకూటాలయాన్ని రామంజపూర్ గ్రామ పరిధి పొలాల మధ్య నిర్మించారన్నారు. ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు, రైతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఇప్పుడు ఆ గుడి అక్కడ నుండి తీసేసి శిల్పాలను ఎక్కడెక్కడ పడేశారని వెంటనే ఆశిల్పాలను తీసుకువచ్చి గుడిని నిర్మించి కాంపౌండ్ వాల్, శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు కేతిరి రాజశేఖర్ ,ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతురి సుభాష్, అంగిడి ప్రశాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మానుపాటి రమేష్ , పాలకుర్తి శ్రీనివాస్ ,ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, కరీంనగర్ జిల్లా కూతాటి శ్రీనివాస్, మానుపాటి మల్లేష్, మంచిర్యాల జిల్లా దుగ్యాల బాబు, రవి, రమేష్, ప్రభాకర్, పోషయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం మార్చి 24, 2025
www.navatelangana.com


# స్వాతంత్రం కోసం ఉరికంభమెక్కిన యోధుడు భగత్ సింగ్

**-సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య**

నవతెలంగాణ-ఖానాపురం



భారతదేశం తెల్లదొరల అణిచివేతలో మగ్గిపోయి దేశంలోని ప్రజానీకం బ్రిటిష్ వాళ్ళ దాడుల్లో లక్షలాది మంది ప్రజలు నేలకొరిగారని, బ్రిటిష్ వారి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం ఎదురొడ్డి పోరాడిన యోధుడు భగత్ సింగ్ అని, దేశ స్వాతంత్రం కోసం ఉరికంభమెక్కిన వీరుడు భగత్ సింగ్ అని సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో వ్యవసాయ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, వారి సంక్షేమం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పేదరికాన్ని రూపు మాపలేదని వాపోయారు. కార్మిక చట్టాలను సవరిస్తూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాలను సైతం రద్దు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ముంజల సాయిలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట

**ఎంపీ కడియం కావ్య. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామ లక్ష్మీ గార్డెన్లో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ కడియం జిల్లా కలెక్టర్ సత్య శారదదేవి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై సామూహిక నమాజ్ ఉపవాస దీక్ష చేపట్టిన అనంతరం ముస్లింలకు విందు ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైనదని మాసం అన్నారు. కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గోవాలో గడ్డంకేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ

నవతెలంగాణ-హనంకొండ చౌరస్తా

గోవాలో ఐదు రోజుల పాటు జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో హనుమకొండ జేఎన్ఐఎస్ క్రీడాకారుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ వెటరన్ విభాగం 55ప్లస్‌లో ఆయన గుజరాత్ , రాజస్థాన్, జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్‌డ్రాలో ప్రవేశించి ఝార్ఖండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో అద్భుత ఆటతో అందరిని ఆకట్టుకున్న గడ్డం కేశవమూర్తికి 'బాయ్' జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్, చీఫ్ కోచ్ త్రిలోక్ శుక్ల ప్రశంసాపత్రం అందజేశారు. గోవాలో జరిగిన ఈ పోటీల్లో వరంగల్ జిల్లా నుంచి 18 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. టీబి ఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో 55ప్లస్ షటిల్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ క్రీడాకారులు గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్, కొలుగూరి ప్రభాకర్‌రావు, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయకుమార్, పొరిక విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, పడాల రాజు ప్రసాద్, ఎండ్ల బిక్షపతి,సుద్దాల సంపత్, వీసం మహేందర్‌రెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్‌లను బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు, షటిల్ కోచులు కూరపాటి రమేష్, మాడిశెట్టి శ్రీధర్, సహచర క్రీడాకారులు వైవి రాజేందర్, చల్ల రాజు, విక్రమ్‌రెడ్డి, గుడి దేవేందర్‌రెడ్డి, కట్ల శ్రీనివాస్ క్రీడాకారులందర్నీ అభినందించారు. గోవాలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరిటేరియస్ సర్టిఫికెట్లు సాధించడం పట్ల టీబీఏ అభినందనలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, టి యు డబ్ల్యూ జే వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్‌తో పాటు,పలువురు జర్నలిస్టులు కేశవమూర్తిని అభినందించారు.




## యువత భగత్‌సింగ్ బాటలో ప్రయాణించాలి

**మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి**

నవతెలంగాణ-పరకాల



దేశ స్వేచ్ఛా స్వాతంత్రాల కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అతి పిన్న వయసులో గడగడలాడించిన విప్లవ వీర కిషోరం షాహిద్ భగత్‌సింగ్ బాటలో యువత ప్రయాణించాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి అన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖదేవ్‌ల 93వర్ధంతి పరకాల అమరవీరుల మైదానంలో ప్రజా సంక్షేమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మడికొండ రఘుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ దేశంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడంతో యువత సరైన దిశా నిర్దేశం లేక అక్రమ మార్గంలో పయనిస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు ఎన్నడు లేని విధంగా మతోన్మాదం పెరిగిపోతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అంకేశ్వరపు ఐలయ్య, దాసరి రమేష్, సునేందర్, పిసిడబ్ల్యూ న్యూస్ పాషా, కోడేపాక భాస్కర్,సిలివేరు మనోహర్,మాడ విజయ్,ప్రభాకర్, కోగిల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తా :** భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత కుల,మత, దోపిడీ, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా, విద్య ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధతం చేద్దామని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు.ఆదివారం కాకతీయ విశ్వ విద్యాలయం మొదటి గేటు ముందు కె.యు. గర్ల్స్ హాస్టల్స్‌లో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్, వంశీ,సహాయ కార్యదర్శులు, యాదగిరి,చందన, కోశాధికారి సంగీత, యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్, మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన, మనోజ్, నవీన్, అంజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**నయీంనగర్ :** కాజీపేట పట్టణానికి చెందిన పర్యావరణ కార్యకర్త ప్రకాష్ ఆదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ సుబేదార్‌లోని రెడ్‌క్రాస్‌లో తలసేమియా రోగుల కోసం 20వసారి రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ యువత అపోహలు వీడి వేసవికాలంలో రక్తదానం చేయాలని, వేసవికాలంలో రక్తదానం కొరత తీవ్రంగా ఉంటుంది తెలిపారు.

**శాయంపేట :** యువత శక్తిని పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఆదివారం షహత్ భగత్సంగ్, రాజ్‌గురు సుభోవు 84న వర్ధంతి వేడుకలను ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా డివిజనల్ కార్యదర్శి నీల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ముఖ్యఅతిథిగ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి పాల్గొని భగత్ సింగ్, సుభ్వ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు సావిత్రి, నాగార్జున మహ్మద్ ఉస్మాన్ యంఎస్ రావు మండ భద్రయ్య, రవీందర్, సతీష్ రంజిత్, శంకర్, రాజమౌళి అనిల్ సునిల్ ప్రేమలత రాజయ్య, మహేష్ క్రిష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జక్రియా ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే వరంగల్ పశ్చిమ నియోజవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులందరం కలిసి ముస్లిం సోదరులకు కబరస్థాన్ కోసం 3 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు.ఈ మేరకు సంబధిత పత్రాలను ముస్లిం మత పెద్దలకు అందించారు.నియోజకర్గంలో దాదాపు 19 ఏళ్లుగా ప్రతియేటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు చేస్తున్నానని,అల్లా ఆశీస్సులతో మీ ముందు ఎమ్మెల్యేగా నిలిచానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.రాజకీయంగా ముస్లింలకు ప్రత్యేక అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీమతి కడియం కావ్యగారు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి , రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కులగన చేసి బీసీల వాటా బీసీలకు ఇవ్వాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేసి బీసీల వాటాను బీసీలకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో నల్లతీగల కుమార్ అధ్యక్షతన జరిగిన ఖిలా వరంగల్ బీసీ హక్కుల సాధన సమితి మహాసభలో కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆమోదించిన బీసీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బీసీ బిల్లు తేవాలన్నారు. రాబోయే రోజుల్లో బీసీలను సమీకరించి వారి హక్కుల కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దండు లక్ష్మణ్, ఓర్సు రాజు, వలబోజు వెంకన్న, మౌటం కుమారస్వామి బోయిన రజిని, తీగల రాజేందర్, జడ రాజు, ఉప్పల రవి, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

నేషనల్ ఎగ్‌కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆదివారం పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఆరుగురు పేద చిరు వ్యాపారస్తులకు నెక్ ద్వారా వివిధ రకాల వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం, మండల బిజెపి నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**టుంగుటూరి రాజేష్ ఖన్నా**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకాన్ని గంగపుత్ర నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం వివిధ కార్పోరేషన్‌ల ద్వారా రాజీవ్ వికాస పథకాన్ని అమలు చేయటాన్ని తెలంగాణ గంగపుత్ర సంఘం హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పథకం ద్వారా 3 నుండి 4 లక్షల వరకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

## కరపత్రాల ఆవిష్కరణ

**నవతెలంగాణ- తొర్రూర్(దంతాలపల్లి)**



కామ్రేడ్ భగత్ సింగ్ 94 వర్ధంతి మార్చి 23 నుండి 30 వరకు వర్ధంతి వారోత్సవాలను విస్తృతంగా గ్రామ గ్రామాన జరపాలని ప్రగతిశీల యువజన సంఘం, పీవైఎల్ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు పీడీఎస్‌యూ నాయకుడు ఉత్తం గణేషు అధ్యక్షతన జరిగింది. సభను ఉద్దేశించి పీడీఎస్‌యూ నాయకులు కొండ మహేష మాట్లాడుతూ భగత్ సింగ్ అనే పేరు గుర్తుకొస్తేనే దేశ ప్రజలందరి హృదయాలు చైతన్యంతో ఉత్తేజమవుతాయని, ప్రగతిశీల భావాలు కలిగిన విద్యార్థులు, యువతీ యువకులు భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలఅన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ, శ్రీకాంత్, నిరంజన్, చందు, అనిల్, ధనుష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్ సూర్యారావుకు నివాళి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

దళిత బహుజన ఆత్మబంధువు, అంబేద్కర్ ఆశయ సాధన లో నిరంతరం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ ఉద్యమకారుడు సందెపోగు జాన్ సూర్యరావు అనారోగ్య కారణాల వలన మృతి చెందాడని ఆయనకు ఘనంగా నివాళులర్పించినట్లు తెలంగాణ రాష్ట్ర కెవిపిఎస్ సహాయ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్‌లు తెలిపారు.

## చలో మానుకోటను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-బయ్యారం:**

ఈ నెల 29న మానుకోటలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని ఆదివారం మండల పరిధిలోని జగ్గుతండా గ్రామంలో బాధావత నరేష్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం జనాభా కలిగి ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం 350 కోట్లు కేటాయించారు కాని ఇప్పటివరకు ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కుంజ రాము వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-కొత్తగూడ**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివాసి లిబరేషన్ టైగర్ ఎఎల్‌టీ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము వర్ధంతి పోస్టర్‌ను తుడు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 27న మోకాలపల్లి గ్రామంలో 20వ వర్ధంతి కార్యక్రమానికి అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల రాము, రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి, జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, బయ్యారం అధ్యక్షులు అలెం కృష్ణ, కొత్తగూడ మాజీ మండల అధ్యక్షులు ఇరుప రవి, దొరపటేల సంఘం అధ్యక్షులు బి.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**నవతెలంగాణ-గార్ల:**

దేశ స్వాతంత్ర పోరాటంలో ఉరి కంభంపై మరణించిన వీరకిశోరాలు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ అన్నారు. మండల కేంద్రంలో ఎఎంఎమ్ ఎస్ అధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుక్ దేవ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సభ్యులు నందిని, వర్ష, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎమ్మెల్సీ దయాకర్ కృషి

**నవతెలంగాణ-తొర్రూర్**



ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌ను మాల మహానాడు జిల్లా నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో తొర్రూరు నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అద్దంకి దయాకర్ విశేష కృషి చేశాడని, ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాజకీయ విశ్లేషకులుగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని తెలిపారు. దళితుల హక్కుల కోసం గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు సంద అనిల్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, యువ నాయకులు ఎనమల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుడా మేలుకో అవగాహనే అసలైన అస్త్రం

- ప్రజల న్యాయం కోసం తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండ
- జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్

**నవతెలంగాణ-మహబూబాబాద్**

వినియోగదారులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు న్యాయం కోసం తెలంగాణ కన్స్యూమర్‌ఫోరం అండగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు సుంకర బోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మహబూబాబాద్ లో ఆదివారం తెలంగాణ కన్స్యూమర్ ఫోరం వినియోగదారుల అవగాహన సదస్సు పానని హైస్కూల్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వినియోగదారునిపై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల వినియోగదారుడు అప్రమతంగా ఉండాలని, ఏ విధమైన మోసం జరిగినా వారికి తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండగా ఉండి వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతామన్నారు. వినియోగదారుడు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా దానికి సంబంధించిన రశీదు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువునైనా విక్రయించినచో వాటికి సంబంధించిన వివరాలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు. వినియోగదారుల అవగాహన సదస్సు ప్రతి మండలలోను, గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో



తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా టీమ్ మేకల కృష్ణయ్య, ఏడెల్లి పరశురాములు మంగు నాయక్, అమృత, వెంకన్న, రాజ్ కుమార్, దోనక ఉప్పలయ్య, మంగలపల్లి కృష్ణమూర్తి, లింగయ్య, మల్లేష్ రమేష్ ఈరు, చెడుపాక యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ రాజ్‌గురుసుఖ్‌దేవ్‌లకు నివాళి

**నవతెలంగాణ-కేసముద్రంరూరల్:**

కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే సెంటర్‌లో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖదేవ్‌ల94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంసీపీఐయూ, ఏఐసీటీయూల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న నాయకులుబొల్లోజు రామ్మోహనాచారి, వేల్పుల వెంకన్న, ఏఐసీటీయూ నాయకులు రమణ బోయిన సురేష్, ధారావత్ వీరన్న, సింగిరెడ్డి కర్ణాకర్, నేరడ వీరస్వామి, ఎండి హబీబ్, పనికర యాకమల్లు, భాషబోయిన మల్లయ్య, దుగ్గిరాల వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంరూరల్:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాలువ తండాలో ఆదివారం విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెళ్లి మొగిలి మాట్లాడుతూ భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగం వల్లనే మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందిందన్నారు. ఈ కార్యక్రమంలో జాటోతు బిచ్చానాయక్, గుగులోతు దేవ్లా, వాంకుడోత్ కుమారస్వామి, ఆంగోతు భీమా, మంగ కట్టయ్య, వాంకుడోతు మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో మెగా హెల్త్ క్యాంపు

**నవతెలంగాణ-కొత్తగూడ**

మండలంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ రంగ సంస్థ ఆయన మిథాని సహకారంతో కొత్తగూడ పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఏజెన్సీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో దోహదపడుతుందని, ఈమెగా క్యాంపులో పాల్గొన్న ప్రజలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేసి నాణ్యమైన మందులను పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో ఏజెన్సీలో ఉన్నా ప్రతి మండల కేంద్రంలో ఐటీడీఏ, ఆధ్వర్యంలో మిథాని వారి సహకారంతో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఐటిడిఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్, మిథాని జనరల్ మేనేజర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

## జమిలి ఎన్నికలే అభివృద్ధికి సోపానం: బిజెపి

నవతెలంగాణ-కొడకండ్ల



జమిలి ఎన్నికలే భారత దేశ అభివృద్ధికి సోపానమని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ అన్నారు. ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌడ రమేష్ హాజరయ్యారు ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యమన్నారు. జెమిలి ఎన్నికలు నిర్వహించకపోతే ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్య నిర్వహణ సమయం వృధా అవుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశం అస్తిత్వం పాలు కావడానికి ప్రధాన కారణమని పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల అస్థిరత తీసుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేక రామ్మోహన్‌రెడ్డి, జమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుంకర్‌నేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, రాష్ట్ర నాయకులు కన్నయ్య, జమిలి ఎన్నికల మండల కన్వీనర్ ముంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ముట్టడికి యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈసందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువత చేతులకు సంకెళ్లు వేస్తుందని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పిలుపులో భాగంగా ఈనెల 25న చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరామని తెలిపారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాలు, మతాల మధ్య గొడవలు సృష్టించి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థులు, యువత చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వానికి శిక్ష విధిస్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్‌గౌడ్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు అభిరామ్ నాయక్ తదితరులు తరలి వెళ్లారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఇసునూరి మల్లేష్, శ్రీనివాస్ మాతృమూర్తి ఆదివారం పరమపదించారు. వారికి నెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి దామర నాగరాజు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, 219 బూత్ అధ్యక్షులు కొండ్ర యోనా, 220 బూత్ అధ్యక్షులు మారబోయిన ఉప్పలయ్య, సీనియర్ నాయకులు ఏస్తాపురం కిష్టయ్య, జగ్గం ఆనంద్, కడారి శ్రీనివాస్, నర్సింగరాములు, యువ నాయకులు కొండ్ర ప్రవీణ్, కొత్తకొండ గంగాధర్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ భిక్షపతి
- ఓంసార్ ఆసుపత్రిలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ మాచర్ల భిక్షపతి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓంసార్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ కె.అపర్ణ ఆధ్వర్యంలో 250 మందికి రూ.10 నుండి 12 వేల విలువచేసే ఫైబ్రో స్కాన్, బీఎండి, థైరాడ్ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నన్ డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ 250 మందిలో 100 మందికి కాలేయం సంబంధించి ఫైబ్రో స్కాన్, వందమందికి బీఎండీ, 50 మందికి థైరాడ్ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కాలేయం సంబంధించిన వైద్య పరీక్షల్లో పదిమంది మాత్రమే ఎలాంటి కొవ్వు శాతం లేకుండా ఉన్నారని, మిగతా 90 మంది లివర్ లో కొవ్వు శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. బీఎండీ వైద్య పరీక్షల్లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని 70 మందికి కాల్షియం లోపం తక్కువగా ఉందని తెలిపారు. కొవ్వు శాతాన్ని తగ్గించేందుకు ఊబకాయం (బరువును) తగ్గించాలని, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం, ఆకుకూరలు, పాలు, పండ్లు చేపలు వాడాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్న వ్యాధిగ్రస్తులు ఉదయం సూర్యరశ్మి సమయంలో గంటసేపు నడవాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్నవారు మాంసాహారం, మద్యాన్ని తీసుకోరాదని ఆకుకూరలు, పాలు, పెరుగు నెయ్యి లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



అందించాలనే సంకల్పంతో ఓం సార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంత ప్రజలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను కొవ్వు శాతం రహిత పదార్థాల నుండి కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారిణి కె.అపర్ణ, విద్యుత్ శాఖ అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావులను ఘనంగా సన్మానించారు. ఓంసార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలకు భారీగా స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈకార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎస్సై మేకల లింగారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, నాయకులు కమ్మగాని నాగన్న, ల్యాబ్ టెక్నీషియన్‌లు తరుణ్, సాయి, సూర్యలతోపాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసోమేశ్వర ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబు సమర్పణ

- ఆలయ ఈవో మోహన్ బాబు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి హనుమకొండకు చెందిన భక్తుడు నాంపల్లి మదనాచారి, లత కుటుంబ సభ్యులు ప్రణీత్, నిహారిక, ప్రభాత్-రుషిత దంపతులు వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబును ఆలయానికి సమర్పించారని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలయానికి రూ.2 లక్షల 90 వేల విలువచేసే 2 కిలోల 981 గ్రాముల మిశ్రమ వెండితో తయారుచేసిన వస్తువులను సమర్పించారని తెలిపారు. వెండి గంగాళం, అష్టలక్ష్మి వెండి చెంబును ఆలయానికి సమర్పించిన భక్తులను ఈవో అభినందించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటడెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఆలయ ఉప ప్రధాన అర్చకులు డీవీఆర్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లొంక ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- ఐలయ్య కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డితో కలిసి ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఐలయ్య క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ఐలయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ గ్రామ అధ్యక్షుడు ముస్కురాము, ముస్కు బాబురావు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు అశోక్, అనుముల రమేష్, మహమ్మద్ చాంద్‌బాషా, గోనె మల్లేష్, దామర సోమయ్య, అనుముల రాజు, పులి శ్యామ్, దామెర ప్రశాంత్, లొంక సురేష్, గాదరి కుమార్, తోడుసు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

